నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
మంగళవారం నవంబర్ 19, 2024 www.navatelangana.com

ఆదెమ్మ సేవలు చిరస్మరణీయం



నవతెలంగాణ-కేతెపల్లి

బోళ్ల ఆదమ్మ సేవలు చిరస్మరణీయమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు అన్నారు. సోమవారం కొప్పోలు గ్రామానికి చెందిన ఆ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ బోళ్ల నరసింహారెడ్డి తల్లి బోళ్ల ఆదమ్మ 17వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో విశేష కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బోళ్ళ నరసింహారెడ్డి , కోడల్లు బోళ్ల మాధవి , బోళ్ల జానకమ్మ, పార్టీ మాజీ మండల కార్యదర్శి లకపాక రాజు , దుర్గం అంజయ్య పాల్గొన్నారు.

నకిరేకల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నకిరేకల్



శాడిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మ్యాథ్స్ టాలెంట్ టెస్టులో పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. రాములు తెలిపారు. పాఠశాలకు చెందిన రాపోలు శృతి, ఆకవరపు నందిని టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్య ప్రముఖ ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఉచిత విద్య తో పాటు హాస్టల్ వసతి కల్పించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ట్యూషన్ ఫీజు. హాస్టల్ ఫీజు కట్టాల్సిన అవసరం లేకుండా ఫీజు మొత్తాన్ని ఫౌండేషన్ భరిస్తుందని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల విద్యాధికారి మేక నాగయ్య, ప్రధానోపాధ్యాయులు కే రాములు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు

- నల్లగొండలో 88 పరీక్ష కేంద్రాలలో 15257 మంది , సూర్యాపేటలో 9,232 మంది, యాదాద్రి భువనగిరి.15కేంద్రాల్లో 3073 మంది హాజరు
- గూప్-3 పరీక్షలను పకడ్బందీగ నిర్వహించాము
- ఎస్పీ శరత్ చంద్ర పవార్



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిది

రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించిన గ్రూప్-3 పరీక్షలు నల్లగొండ జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయి. కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ సాఫీగా పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఆయా జిల్లాల కలెక్టర్లు సోమవారం ప్రకటించారు.గ్రూప్- 3 పరీక్షలలో భాగంగా సోమవారం నిర్వహించిన గ్రూప్ -3 పరీక్షలు నల్లగొండ జిల్లాలో ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. నల్గొండ, మిర్యాలగూడ రెండు పట్టణాలలో కలుపుకొని 88 పరీక్ష కేంద్రాలకు 28,353 మంది అభ్యర్థులను కేటాయించగా, సోమవారం నాటి పరీక్షకు 15257 మంది అభ్యర్థులు హాజరయ్యారని, 1396 మంది గైర్హాజరయ్యారని, హాజరైన వారి శాతం 53.81 గా నమోదైనట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.సూర్యాపేట జిల్లాలో జరిగిన పరీక్షకు. సోమవారం జిల్లాలో మొత్తం 16,543 మంది అభ్యర్థులకు గాను, 9,232 మంది హాజరు కాగా, 7,311 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. సగటున 55.8 శాతం హాజరు నమోదయ్యిందని సూర్యాపేట జిల్లా కలెక్టర్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ప్రశాంతంగా నిర్వహించిన అధికారులు అభినందించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో. జిల్లా వ్యాప్తంగా మొత్తం 15కేంద్రాల్లో ఈ పరీక్షలు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 6043 మంది అభ్యర్థులు గ్రూప్ 3కి దరఖాస్తు చేయగా.. వారిలో పేపర్ 1 పరీక్షకు 3098 మంది, 51.26 ,పేపర్ 2 పరీక్షకు 3094 మంది, 51.19%, సోమవారం జరిగిన పేపర్-3 పరీక్షకు 3073 మంది 50.85 శాతం హాజరయ్యారు. తొలిరోజు మొత్తం కలిపి 50.85 శాతం హాజరు నమోదైందని టీజీపీఎస్సీ అధికారులు పేర్కొన్నారు.

గ్రూప్-3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాం
ఎస్పీ శరత్ చంద్ర పవార్

పటిష్ఠ పోలీసు భద్రతతో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో గ్రూప్ -3 పరీక్షా నిర్వహణ. జరిగిందని నల్లగొండ. జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని కాకతీయ కళాశాలలోని గ్రూప్-3 పరీక్షా సరళిని ఆయన పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పూర్తి భద్రత కల్పించినట్లు తెలిపారు.

పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నేతృత్వంలో సోమవారం జరిగిన గ్రూప్-3 పరీక్ష పేపర్ 3 ప్రశాంతంగా ముగిసింది. మిర్యాలగూడ పట్టణ,



మండలంలో 28 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాలలో మొత్తం 7798 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా పేపర్-3 పరీక్షకు 2900 అభ్యర్థులు హాజరయ్యారు. 37శాతం మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకాగా 63 శాతం అభ్యర్థులు గైర్హాజరయ్యారు సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మిర్యాలగూడ పట్టణంలోని కాకతీయ హై స్కూల్, మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ను తనిఖీ చేశారు. ఆయన వెంట మిర్యాలగూడ తహసిల్దార్ హరిబాబు తదితరులు ఉన్నారు.

బీసీల హక్కుల పరిరక్షణకే బీసీ కమిషన్

- ఈ నెల 26 వరకు కమిషన్ బహిరంగ విచారణలు
- రాష్ట్రంలో కోటి 15 లక్షల పైచిలుకు కుటుంబాలను సర్వే చేస్తున్నాం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

బీసీ హక్కుల పరిరక్షణ కోసం బీసీ కమిషన్ పనిచేస్తుందని, బీసీ కమిషన్ ఈ విషయంలో ముక్కుసూటిగా వ్యవహరిస్తుందని, సమాజంలో వెనకబడిన బలహీనవర్గాల ప్రజలు ఎంతమంది ఉన్నారో తెలిస్తే వారికి అవకాశాలు కల్పించేందుకు ఆస్కారం ఉంటుందని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మెన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. సోమవారం ఉమ్మడి నల్గొండ జిల్లాలో వెనుకబడిన తరగతుల సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన స్థితిగతులు, వెనుకబాటుతనం, వారికి కల్పించాల్సిన అవకాశాలు తదితర అంశాలపై అధ్యయనం నిమిత్తం జిల్లా కలెక్టర్ కార్యాలయావరణలోని ఉదయాదిత్య భవన్‌లో బీసీ కమిషన్ బహిరంగ విచారణ చేపట్టింది. ఇందులో భాగంగా వివిధ కుల సంఘాలు, వ్యక్తులు, సంస్థలతో విజ్ఞాపనాలను స్వీకరించిన అనంతరం బీసీ కమిషన్ చైర్మెన్ నిరంజన్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల పరిస్థితులను తెలుసుకొని వారి హక్కుల రక్షణ కోసం కృషి చేసేందుకు రాష్ట్ర బీసీ కమిషన్ బహిరంగ విచారణలు నిర్వహిస్తున్నదని, ఇప్పటివరకు 5 విచారణలు పూర్తి చేయగా, ఇది 6 వ దని అన్నారు. ఈ నెల 26 వరకు కమిషన్ బహిరంగ విచారణలు ఆయా జిల్లాల్లో కొనసాగుతాయని చెప్పారు. బీసీలపై ఎక్కడైనా దాడులు జరిగినట్లయితే చర్య తీసుకునెందుకైనా బీసీ కమిషన్ వెనకాడదని తెలిపారు.

రాష్ట్రంలో కోటీ 15 లక్షల పైచిలుకు కుటుంబాలను సర్వే చేస్తున్నాం

రాష్ట్రంలో నిర్వహిస్తున్న సమగ్ర కుల సర్వే చారిత్రాత్మక నిర్ణయం అని, దీనివల్ల రాష్ట్రంలో జనాభాలో బీసీలు ఎంతమంది ఉన్నారో తెలుస్తుందన్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో కోటీ 15 లక్షల పైచిలుకు కుటుంబాలను రాష్ట్రవ్యాప్తంగా గుర్తించడం జరిగిందని, ఇందులో 87,000 మంది ఎన్యుమరేటర్లు ఇప్పటివరకు ఇండ్లకు వెళ్లి సమాచారాన్ని సేకరిస్తున్నారని, సమగ్ర కుటుంబ సర్వే వివరాలు పూర్తిగా పబ్లిక్ డొమైన్‌లో పెట్టడం జరుగుతుందని చెప్పారు. అయితే ఈ సర్వేపై కొందరు ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని, సమాజంలో వెనుకబడి, బలహీనంగా ఉన్న వారు ఎంతమందో తెలిస్తే మంచి అవకాశాలు కల్పించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ఇప్పటివరకు 65 నుండి 70శాతం సర్వే పూర్తయిందని, నల్గొండ జిల్లాలో 5 లక్షల 4542 మంది కుటుంబాలకు గాను ఇప్పటివరకు 4 లక్షల ఇరవై వేల 954 కుటుంబాలను సర్వే చేసి 84శాతం సర్వే పూర్తి చేయడం పట్ల ఆయన అభినందించారు. అదేవిధంగా యాదాద్రి, సూర్యాపేట జిల్లాలో సైతం సర్వే బాగా నిర్వహిస్తుండడం పట్ల ఆయా జిల్లాల యంత్రంగాలను అభినందించారు.



సోమవారం నిర్వహించిన బహిరంగ విచారణ సందర్భంగా విశ్వకర్మ ,బ్రాహ్మణ, పూసల, రజక, కుమ్మర, కమ్మరి ,ఉప్పర అన్ని కుల సంఘాలు మజ్లీస్, జమైతే ఇస్లాం ఇతర సంఘాల వారు వచ్చి వారి బాధలను, వారి కోరికలను విన్నవించుకున్నారని, రెండు సంవత్సరాల తొమ్మిది నెలల కాల పరిమితిలో బీసీ కమిషన్ బీసీలకు న్యాయం చేసేందుకు కృషి చేస్తుందని తెలిపారు. బీసీలకు జనాభా పరంగా రిజర్వేషన్లు కల్పించాలని, క్రిమిలేయర్ తొలగించాలని, ప్రమోషన్లలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, నాయి బ్రాహ్మణులను ఆలయాలలో ఉద్యోగులుగా గుర్తించాలని, బేస్తలను బీసీ ఏ నుండి ఎస్టీకి మార్చాలని, కుమ్మరులకు చెరువు మట్టిని ఉచితంగా ఇవ్వాలని, ముదిరాజులు, కుమ్మరి, బట్రాజ్ తదితర కులాలను బీసీ డీ నుండి ఏ కి మార్చాలని, రజకులను ఎస్సీలుగా గుర్తించాలని, పిచ్చకుంట్లను పూర్తిగా ఆ పేరు పిలవడం మానేసి వంశ రాజ్ గా మాత్రమే పిలవాలని విజ్ఞాపనలు వచ్చాయని వాటన్నిటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని, బీసీ కమిషన్ పై ఎలాంటి అపనమ్మకం అవసరం లేదని తెలిపారు.

భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బీసీ స్థితిగతులను తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ఆర్థిక ఉపాధి రాజకీయ కుల గణన తలపెట్టిందని, అనాదికాలం నుండి బీసీలు వివక్షకు గురవుతున్నారని, కుల వృత్తుల వారు ఇబ్బంది పడుతున్నారని, కొంతలో మార్పు వచ్చినప్పటికీ ఇంకా మార్పు రావాల్సిన అవసరం ఉందని, కులవృత్తుల వారు కులాలు చేయడం లేదని, దాంతో వారు ఉపాధి కోల్పోతున్నారని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని బీసీల అభ్యున్నతికి బీసీ కమిషన్ కృషి చేయాలని కోరారు. అంతకంటే ముందు జరిగిన తన స్వాగతోపన్యాసం లో బీసీ కమిషన్ చైర్మెన్ మాట్లాడుతూ బీసీలకు అన్యాయం జరగరాదన్నదే బీసీ కమిషన్ బాధ్యతని, ఈ బాధ్యత నెరవేర్చడానికి తాము ఎంతైనా కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు సమగ్ర కుటుంబ సర్వే పట్ల ఉన్న అపోహలను విడనాడి ఎన్యుమరేటర్లు అడిగిన సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. బీసీలలో ప్రస్తుతం చైతన్యం పెరిగిందని, సమాజంలో ఏ కులం వారు ఎంతమంది ఉన్నారో తెలిస్తే వారికి మంచి అవకాశాలు కల్పించేందుకు అవకాశం ఉంటుందని ,దీంతో బీసీలకు మేలు చేసేందుకు అవకాశం ఉందని, ఈ విషయంపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.

బీసీ కమిషన్ బహిరంగ విచారణకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాం
నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఉదయం బహిరంగ విచారణ ప్రారంభానికి ముందు నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ బీసీ కమిషన్ బహిరంగ విచారణకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, ప్రత్యేకించి అఫిడవిట్ ఏర్పాటు చేయడంతో పాటు, జిరాక్స్ ,అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు.

బహిరంగ విచారణ సద్వినియోగం చేసుకోవాలి
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

బీసీ కులాలు, ఉపకులాల సమస్యలను విని పరిష్కరించేందుకు ఇప్పటివరకు 5 జిల్లాలు తిరిగిన బీసీ కమిషన్ సంఘాలు, సభ్యులు, వ్యక్తులు అందరికీ అవకాశం కల్పించడం జరుగుతుందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కోరారు .

ప్రత్యక్షంగా సమస్యలు తెలుసుకోవడం అభినందనీయం
సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

బీసీ కమిషన్ ప్రజల వద్దకు వెళ్లి బిసిల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వారి అభ్యున్నతికి కృషి చేయడం చాలా సంతోషమని. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బీసీ కమిషన్ బహిరంగ విచారణలో బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మీలు మాట్లాడారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,నల్గొండ జిల్లా బీసీ సంక్షేమ అధికారి నిజాం అలీ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లా బీసీ సంక్షేమ అధికారులు అనసూయ, యాదయ్య తో పాటు ,వివిధ శాఖల అధికారులు. బీసీ సంఘాల నాయకులు తమ అభిప్రాయాలను బీసీ కమిషన్ కు తెలియజేశారు. అభిప్రాయాలను తెలియజేసిన వారిలో కాంగ్రెస్ జిల్లా నాయకులు దూదిమెట్ల సత్తయ్యతో పాటు మూడు జిల్లాల వారు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన

- మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ప్రజా వ్యతిరేక పరిపాలన సాగుతుందని మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని పాలశీతల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన రాష్ట్రంలో కేసీఆర్ 10 ఏండ్ల కాలంలో ప్రజలు మెచ్చిన పరిపాలన కొనసాగించారన్నారు. కాంగ్రెస్ పార్టీ మాయ మాటలను నమ్మి ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను ఏ ఒక్కటి అమలు చేయకుండా తమకు ఇష్టం వచ్చినట్లు పరిపాలిస్తున్నారన్నారు. రైతు రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, నూతన పెన్షన్లు నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు 2500 ధాన్యం కొనుగోలులో, రైతులకు 24 గంటల కరెంటు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ పాలన విజయోత్సవాలు జరుపుతాం అనడం సిగ్గుచేటన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ప్రజా వ్యతిరేక పరిపాలన సాగుతుందని రాష్ట్ర ప్రజలంతా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమే కావాలని కోరుతున్నారని తెలిపారు. ఇకనుంచి కాంగ్రెస్ పార్టీ మాయమాటలను ప్రజలు ఎవరు నమ్మరని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ గుండెబోయిన లింగం యాదవ్, పెద్దిశెట్టి సత్యం, బోడ యాదగిరి, మేకల వెంకటయ్య ,అయోధ్య, గిరి శేఖర్, సలాం ,శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- డీఎస్ఓ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఐకేపీ కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకు వచ్చిన వరి ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని డీఎస్ఓ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిన్నఅడిసర్లపల్లి గ్రామం వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకు వచ్చినటువంటి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు జరపాలని 17 శాతం తేమ ఉన్నటువంటి ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని అన్నారు. రోజువారి ధాన్యం తేమశాతం వివరాలను రికార్డులలో నమోదు చేయాలని మిషన్‌తో కోసిన వడ్లలో తాలు లేకుండా ప్రతి రైతు వడ్లను తూర్పాల పట్టుకోవాలన్నారు. తాలు పట్టినటువంటి వడ్లను మాత్రమే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని సీఈఓ పల్లా తిరుపతిరెడ్డికి సెంటర్ నిర్వాహకులకు సూచించారు. ధాన్యం పండించినటువంటి రైతులు దళారులకు అమ్మి నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి ఐకేపీ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి రైతులు ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఆయన వెంట దేవరకొండ సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ గౌడ్, సీఈఓ పల్లా తిరుపతిరెడ్డి, ఏఈవో మల్లేష్ ,సెంటర్ నిర్వాకులు ఉన్నారు.

షరత్తుల్లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



నవతెలంగాణ-చండూరు

రైతులు పండించిన ప్రతి గింజను ఎలాంటి షరతు లేకుండా కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. సోమవారం చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట గ్రామంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆ పార్టీ మండల కమిటీ సభ్యులతో కలిసిఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు అష్ట కష్టాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ధాన్యం అమ్ముకునేందుకు వచ్చిన రైతులను తేమ శాతం పేరుతోరైతులను రోజుల తరబడికొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో సాగు కోసంరైతు చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) చండూరు మండల కమిటీ సభ్యులు చిట్టిమల్ల లింగయ్య, ఆ గ్రామ రైతులు బి.నరసింహ, కె.రామలింగం, గంట గణపతి, బోయపల్లి శివలింగం తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లులేని పేదలందరికీ ఇండ్లు, స్థలాలు ఇవ్వాలి

నవతెలంగాణ-చింతపల్లి



ఇండ్లులేని పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని కురుమపల్లి గ్రామంలో ఆ పార్టీ మండల మహాసభ నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు ఎండి సర్దార్ జెండా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ మతోన్మాత విధానాలకు వ్యతిరేకంగా, అన్ని రాజకీయ పార్టీలను సమీకరించిన ఉద్యమ వీరుడు ఏచూరి అని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ సభ్యుల పైన ఉందన్నారు. ఏచూరి విద్యార్థి దశ నుంచి ఉద్యమాల వైపు నిలిచారు. ఏచూరి పోరాట పటిమను గుర్తించి పుచ్చలపల్లి సుందరయ్య ప్రోత్సహించారని, ఆయన ఉన్నతమైన కుటుంబంలో పుట్టి పేదల కోసం తను నమ్మిన సిద్ధాంతాన్ని పట్టు వదలకుండా 50 ఏండ్లు హక్కుల కోసం నిరంతరం పోరాటం చేశారని తెలిపారు. దేశంలోనే ప్రస్తుతం తీవ్రమైన పరిణామాలు జరుగుతున్నాయని. జమిలీ ఎన్నికలు జరగాలని కేంద్రం నిర్ణయం తీసుకుందన్నారు. దేశ చరిత్రను వక్రీకరించాలని. చూస్తుందని విమర్శించారు. అనంతరం ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ తెలంగాణ రైతంగ సాయుధ పోరాటానికి బీజేపీ మతం రంగు పూస్తుంద నివిమర్శించారు. భూమి భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ధరలు భూస్వాముల రజాకార్ల ఆగడాలకు అంచివేతకు వ్యతిరేకంగా ప్రజలు ఎర్రజెండా నాయకత్వంలో తిరుగుబాటు చేశారని తెలిపారు. ఆర్థిక దోపిడీ సామాజిక. అణచి వేతలను. ఆ రోజుల్లో కులాలకు మతాలకు అతీతంగా. తీవ్రంగా వ్యతిరేకించారని చెప్పారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎక్కడ ఏసిన గొంగడి అక్కడే ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను. అమలు చేసేంతవరకు ప్రజల తరపున. ఈ శాఖ ఆధ్వర్యంలో పోరాట నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం 8మంది సభ్యులతో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా గూడుగుండ్ల రాములు ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పోలే యాదయ్య సర్దార్ ఆరకంటి పెద్దలు లక్ష్మమ్మ ,పోలోజి బ్రహ్మం ,బడారి బాలయ్య, మోహన్ చలచముల కోటేష్, శిరిసిన వాడ శీను ,బచ్చనబోని వెంకటయ్య ,లారీ కృష్ణయ్య ,అంబేద్కర్ ఈశ్వర్‌జి, తదితరులు పాల్గొన్నారు.

కంప చెట్లు తొలగించాలి: సీపీఐ(ఎం)



నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్లగొండ పట్టణకేంద్రంలో పెద్దబండ 4వ తరగతి ఉద్యోగుల కాలనీలో కంపచెట్లతో మూసుకుపోయిన రోడ్డును శుభ్రం చేయించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆ పార్టీ 20వ వార్డు శాఖ ఆధ్వర్యంలో మిర్యాలగూడలో జరుగుతున్న జిల్లా మహాసభల జయప్రదం కోసం ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20వ వార్డులో కంపచెట్లు పెరిగిపోయి రోడ్లు మూసుకుపోయాయని అన్నారు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక పందులు పొర్లాడుతున్నాయని దాని ద్వారా ప్రజలకు అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. మున్సిపల్ అధికారులు వార్డు సందర్శన చేసి కంప చెట్లు తొలగించి గుంతలు పడిన రోడ్లు మట్టి పోయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 2, 3 ,4 తేదీల్లో మిర్యాలగూడ పట్టణంలో సీపీఐ(ఎం) 21వ జిల్లా మహాసభలు జరుగుతున్నాయని ఆ సందర్భంగా డిసెంబర్ 2న జరిగే బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కమిటీ సభ్యులు గాద నరసింహ శాఖ కార్యదర్శి పాక లింగయ్య సహాయ కార్యదర్శి కొత్త అశోక్ , సోముల యాదయ్య, మెడిశెట్టి లింగమ్మ చంద్రమ్మ, మన్నే శంకర్ రాధాకృష్ణ, వెంకటమ్మా, తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు ఇబ్బందుల్లేకుండా చూడండి

- మున్సిపల్ చైర్మెన్ రజిత శ్రీనివాస్

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణంలోని పన్నాల గూడెం మెయిన్ రోడ్డు గడ్డం లింగయ్య ఆస్పత్రి నుండి మాజీ సర్పంచ్ పన్నాల రాఘవరెడ్డి ఇంటి వరకు అస్తవ్యస్తంగా ఉన్న కరెంటు స్తంభాలను సరిచేసి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని మునిసిపల్ చైర్మెన్ చౌగొని రజిత శ్రీనివాస్ గౌడ్ కోరారు. సోమవారం పట్టణంలోని పదవ వార్డులో పర్యటించారు అక్కడ నెలకొని ఉన్న సమస్యలను పరిశీలించారు. అదేవిధంగా డ్రెయినేజీ వ్యవస్థను పటిష్టం చేయాలని సూచించారు. ఆయన వెంట కౌన్సిలర్లు చౌగోని అఖిల లక్ష్మణ్, చౌగోని రాములమ్మ సైదులు, మున్సిపల్ సిబ్బంది ఇబ్రాహీం, సలీమ్, సతీష్ రెడ్డి ఉన్నారు.



బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు విడుదల చేయాలని వినతి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద పెండింగ్‌లో ఉన్న రూ.175 కోట్లు విడుదల చేయాలని కోరుతూ కేవీపీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాలడుగు నాగార్జున సోమవారం కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కంభంపాటి శంకర్ ,జిల్లా అధ్యక్షుడు ఆకునూరి నరేష్ ఉన్నారు.

క్రిమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీసీ లకు క్రిమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలనీ బీసీ కమిషన్ చైర్మెన్ నిరంజన్ కు వినతి పత్రం అందించినట్లు బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేశ్ తెలిపారు.సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రం లో బీసీ కమిషన్ నిర్వహించిన బహిరంగ విచారణకు హాజరై బీసీ ఉద్యోగుల సమస్యలు విన్నవించినట్లు చెప్పారు.. బీసీ లకు క్రిమి లేయర్ ను రద్దు చేయాలి లేదా పరిధిని 8లక్షల నుండి 30లక్షల కు పెంచాలని అన్నారు. సమగ్ర కుల గణన ద్వారా జనాభా దామాషా ప్రకారం బీసీ లకు విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని,ఎస్సీ, ఎస్టీ,ఉద్యోగుల మాదిరిగా బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ లకు క్రిమి లేయర్ విధానాన్ని ఎత్తివేయాలి లేదా దాన్ని 8 లక్షల పరిమితి నుండి 30 లక్షల కు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రణదేవ్, ఉద్యోగుల సంఘం గౌరవ సలహాదారుడు ఉద్యోగుల సంఘం గౌరవ సలహదారుడు శంకర్ ముదిరాజ్ సోమ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీ కమిషన్‌ను కలిసిన సగర ఉప్పర సంఘం

నవతెలంగాణ-చండూరు

బీసీ కులాల స్థితి గతులపై అధ్యయనం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ బృందాన్ని నల్లగొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో భారీగా సగరులు హాజరై తమ కుల స్థితి గతులపై బీసీ కమిషన్ చైర్మెన్ నిరంజన్ ,బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాశ్, సురేందర్‌కి బాల లక్ష్మి కి విన్నవించారు. భవన నిర్మాణం ప్రధాన కుల వృత్తి కావున భవన నిర్మాణ కార్పొరేషన్ లో జాతికి లోన్లు ఇచ్చి ఆదుకోవాలని, కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా సగర సంఘం అధ్యక్షులు నేర్లకంటి రవికుమార్ సాగర్, ప్రధాన కార్యదర్శి బలుగూరి కరుణాకర్ సాగర్, కోశాధికారి కొలుగూరి ప్రవీణ్ సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కల్లెట్ల మారయ్య సాగర్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సందు పట్ల లక్ష్మణ్ సాగర్, మాజీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కంచర్ల అంజయ్య, మాజీ కోశాధికారి నేర్లకంటి దయాసాగర్ ,నేర్లకంటి సుధాకర్ , ఆలేటి జగమయ్య , ఉంగరాల సైదులు , లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి సంబరాలు

నవతెలంగాణ-కట్టంగూర్

ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో తెలంగాణ సంబరాలను ఈనెల 14 నుండి డిసెంబర్ 9వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఐకేపీ ఏపీఎం కస్పరాజు సైదులు తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలోని మహిళా సమాఖ్య భవనంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి మహిళలకు అందించిన ప్రత్యేక పథకాలపై అవగాహనా కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం అందించే లోన్ బీమా, ప్రమాద బీమా, పావలా వడ్డీ రుణాలు, పాడి గేదలు, పెరటి కోళ్ల పంపిణీ, అమ్మ ఆదర్శ పాఠశాల తదితర అంశాలపై సభ్యులకు వివరించనున్నట్లు తెలిపారు. సమావేశంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు తాటిపాముల చైతన్య, సీసీలు కారింగ్ శంకర్, వెంకన్న, మల్లీశ్వరి, సిబ్బంది ఇందిరా, శాంతి వివిధ గ్రామాల వివోఏలు ఉన్నారు.

బీసీలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



అర్హులైన బీసీల అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని హుజూర్‌నగర్ పద్మశాలి సంఘం, బీసీ సంఘం నాయకులు గంజిశివ, బొడ్డు గోవిందరావు సోమవారం రాష్ట్ర బీసీ కమిటీ చైర్మెన్ నిరంజన్‌ను, రాపోలు జయప్రకాష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడ్జెట్లో బీసీల జనాభా కనుగుణంగా నిధులను కేటాయించాలన్నారు. కేటాయించిన నిధులను పూర్తిగా ప్రభుత్వం ఖర్చు చేయాలన్నారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో నాయకులను సన్మానించారు

మండలానికి బుడ్డా శనగలు మంజూరు ఏఓ

నవతెలంగాణ-మునగాల



వేసంగిసీజన్‌లో బుడ్డ శనగలు సాగు చేసే రైతులకు వ్యవసాయ కార్యాలయంలో విత్తనాలు అందుబాటులో వున్నాయని మండల వ్యవసాయ అధికారి బుంగ రాజు తెలిపారు. సోమవారం ఏఓ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మండలానికి 20 క్వింటాళ్ల విత్తనాలు మంజూరయ్యాయన్నారు. విత్తనాలకు సబ్సిడీ వుండదని తెలిపారు.20 కిలోల బస్తాకు రూ.1740 చెల్లించాలని తెలిపారు. నేటి నుంచి విత్తనాలు పంపిణీ జరుగుతుందన్నారు. కావాల్సిన రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం జీరాక్స్, ఆధార్‌కార్డు జీరాక్స్‌లు తీసుకొని మునగాల సహకార సంఘం కార్యాలయానికి రావాలని సూచించారు.

నిప్పు పెడితే ముప్పే...

- వరి కొయ్యాలకు నిప్పు పెడుతున్న రైతులు
- భూసారం తగ్గి దిగుబడుల పై తీవ్ర ప్రభావం
- భూసారం పెరుగుతదనే భావన తో నిప్పు పెడుతున్న పలువురు రైతులు

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్



వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో అటు పర్యావరణానికి ఇటు భూసరానికి పెనుముప్పు వాటిల్లుతుంది. ప్రతి సీజన్‌లో వరి కోతలు పూర్తయిన తర్వాత వరి కొయ్యలకు నిప్పు పెడుతున్నారు. దున్నే సమయంలో కోయ్యలు అడ్డుగా ఉండడంతో పాటు కొయ్యలను కాల్చడంతో పంటకు ఉపయోగపడుతున్నాయనే భావనతో చాలామంది రైతులు వరి కొయ్యలకు నిప్పు పెడుతున్నారు. అయితే ఈ నిప్పు నష్టమే తప్ప ఎలాంటి ఉపయోగం లేదని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. వరి పంటలు పూర్తయి ధాన్యం కొనుగోలు కొనసాగుతున్నాయి. రబీసాగు సన్నద్ధంలో భాగంగా రైతులు తమ పంటల అవశేషాలు తొలగించే ప్రయత్నంలో ఉన్నారు. అయితే ఎక్కువ మంది రైతులు వరి కొయ్యలకు నిప్పు పెట్టి తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. కొయ్యలకు నిప్పు పెట్టడం తో పర్యావరణానికి హని కలగడం తో పాటు భూసారం దెబ్బతింటుంది. క్రమంగా తమ పొలాలు మట్టి దిబ్బగా మారే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. అయితే నిప్పు పెట్టిన వ్యర్థాలు పంట భూసారం పెరుగుతుందని ఎరువుగా ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. దీనితో ప్రతి పంటకు నిప్పు పెడుతున్నారు. దీనికి తోడు వరి కొయ్యలు అదేవిధంగా వదిలేస్తే దున్నే నాట్లు వేసే సమయంలో కోయదుబ్బలు పైకి లేసి ఇబ్బంది పెడతాయని ఆలోచనతో నిప్పు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు.

తీవ్ర నష్టం-ప్రమాదాలు

పంట కొయ్యలకు నిప్పు పెట్టడంతో ఉపయోగాలకంటే నష్టాలు ఎక్కువగా ఉన్నాయి. అటు పర్యావరణం కలుషితమై భూసారం తగ్గుతుంది. పంటకు మేలు చేసే పురుగులు కాలిపోవడంతో పాటు భూమి లవణాలు కోల్పోతుంది. కార్బన్ పొటాషియం పూర్తిగా దెబ్బతింటాయి. భూమి సారం కొంచెం కొంచెం కోల్పోతూ భూమి మీద ప్రభావం చూపుతాయనీ వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. పూర్తిగా రసాయనిక ఎరువులు వాడాల్సి వస్తుంది. భూసారం క్రమంగా తగ్గుతూ పొలాలు మట్టి దిబ్బలుగా మారే ప్రమాదం ఉంది. పొలాల్లో ఉండే బోర్ల కరెంటు వైర్లు కాలిపోతున్నాయి .రోడ్ల పక్కన మంటలు అంటుకుంటూ పక్క పొలాల్లోకి వెళ్లి గడ్డివాములు కాలిపోతున్నాయి. వాహనదారులు సైతం పొగతో ప్రమాదం బారిన పడుతున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం : మండల వ్యవసాయ అధికారి దివ్య



రైతులు వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల లాభాల కంటే నష్టాలు ఎక్కువ అని మండల వ్యవసాయ అధికారి దివ్య తెలిపారు. భూసారం తగ్గి లవణాలు, పంటకు మేలు చేసే సూక్ష్మజీవులు అంతరిం చిపోతున్నాయి. గ్రామాలలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు

- అధికారులు సిబ్బందికి అభినందనలు
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించిన గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. కట్టు దిట్టమైన ఏర్పాట్ల నడుమ సాఫీగా పరీక్షలు నిర్వహించడం జరిగిందని కలెక్టర్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సోమవారం జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 16,543 మంది అభ్యర్థులకు గాను, 9,232 మంది హాజరు కాగా, 7,311 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. సగటున 55.8 శాతం హాజరు నమోదయ్యిందని అన్నారు. పరీక్షలకు విధులు నిర్వహించిన అధికారులకు, సిబ్బందికి, పోలీసు అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ సోమవారం సందర్శించారు. రైతులకు తగు సూచనలు, సలహాలు చేశారు.వడ్లు కోత పూర్తి కాగానే ధాన్యాన్ని అరబెట్టుకొని మట్టి పెల్లలు, గడ్డి, చెత్తచెదారం లేకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని తెలిపారు.అలాగే ప్రస్తుతం చలివాతావరణం పా్రరంభమైనందున వడ్లను ప్రతిరోజూ తూర్పారబట్టి శుభ్రం చేస్తే త్వరగా 17శాతం తేమ రావడానికి ఆస్కారం కలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రావణి, కొనుగోలుకేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

వరికొయ్యను కాల్చొద్దు

ప్రస్తుతం వానాకాలంలో సాగుచేసిన వరి పొలాలు కోతలు జరుగుతున్న క్రమంలో కోతలు పూర్తయిన రైతులు తమ కోసిన కోసిన పొలాలకు మంట పెట్టుడం జరుగుతుందని, అలా మంటపెట్టడం వల్ల అనేక నష్టాలు ఉన్నాయని అందులో మంటలు ఎక్కువై వేడి తీవ్రతకు భూమిలో ఉండే సూక్ష్మజీవులు చనిపోతాయన్నారు. వరి మొదళ్ళలోని నత్రజని, భాస్వరం, పొటాషియంతో పాటు మరికొన్ని సూక్ష్మజీవులు నేలలో కలవకుండా మంటలో చానిపోతాయని తెలిపారు.తరచూ గడ్డి కాల్చే పొలాల్లో నేల సారం కొల్పోతుందని, వరికొయ్య తగలబెట్టడం ద్వారా కాలుష్యంతో పాటు, వాతావరణంలో ఉష్ణోగ్రత పెరుగుతుందని తెలిపారు. ఈ విధంగా వరికొయ్యను కాల్చకుండా కుళ్లింప చేసేందుకు ఒక ఎకరానికి 50 కేజీల సింగిల్ సుపర్ ఫాస్పేట్, 15 కిలోల వరకు యూరియా వరికొయ్యలపై చల్లాలని ఇలా చేసిన అనంతరం నీటిలో ఒకరోజు నానబెట్టి మురగపెట్టాలని, తర్వాత మట్టిలో కలియదున్నడం ద్వారా వరికొయ్యలోని సేంద్రీయ పదార్థాలు భూమికి చేరుతాయని తెలిపారు.

అంతర్రాష్ట్ర దొంగల అరెస్ట్

- 28 లక్షల విలువగల 1 క్వింటా 10 కేజీల గంజాయి సీజ్
- ఏడుగురు రీమాండ్.... ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

నవతెలంగాణ-సూర్యాపేట

పలు రాష్ట్రలలో కొనుగోలు చేసిన గంజాయి ని రవాణా చేస్తుండగా అంతరాష్ట్ర దొంగల ముఠాను జిల్లా పోలీసులు అదుపులోకి తీసుకొని, వారి నుండి రూ.28 లక్షల విలువగల గంజాయితో పాటు 7 గురు నిందితులను రిమాండ్ చేసినట్టు ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్‌తెలిపారు. సోమవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బచ్చెలి మోహనకృష్ణ, కోరా అచ్యుత్ రాజు, షేక్ ఖాసీం, కర్ణాటకకు చెందిన హుక్కావలి విజయ్ కుమార్, బొమ్మగాని శ్రీకాంత్‌గౌడ్‌లు గంజాయి అమ్ముతు ఎక్కువ డబ్బులు సంపాదిస్తుండేవారు. అలాగే కొంత గంజాయిని వారు మహారాష్ట్ర రాష్ట్రం వారికి కూడా అమ్ముతుండేవారు. వీరు అప్పుడప్పుడు ఖాసిం తో పాటుగా ఓడిస్సాకు వెళ్లేవారు. 16వతేదీన షేక్ ఖాసింతో పాటుగా హుక్కావాయి విజయ్, శుభంలతో పాటు బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్, షేక్ మౌలాలిలు అందరూ ఖాసింకు చెందిన రెండు కారులలో ఒడిస్సా రాష్ట్రములోని మల్కాన్ గిరి జిల్లా చింత్రకొండ ప్రాంతముకి వెళ్లి, అక్కడ బాచెలి మోహన్ కృష్ణ ,కోర అచ్యుతరాజుల వద్ద 72 కేజీల గంజాయిని ఒక కేజీ గంజాయి రూ. 2500 చొప్పున కొనుగోలు చేశారు. ఆ గంజాయి ప్యాకెట్‌లని షేక్ ఖాసిం తన రెండు కారులలో వెనుక వైపున డిక్కి కింద దాచిపెట్టి సాయంత్రం వేళలో అక్కడ నుండి బయలుదేరి కర్నాటకలోని బీదర్ ప్రాంతానికి వెళ్ళేందుకుగాను విజయవాడ నుండి సూర్యాపేట మీదుగా హైదరాబాద్ వెల్లుతుండగా సూర్యాపేటలోని ఈనాడు ఆఫీస్ జంక్షన్ సమీపంలోని రాజీవ్ పార్క్ వద్ద సూర్యాపేట 2 పట్టణ ఎస్సై గోపీకృష్ణ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీలు చేస్తుండగా అనుమానస్పదంగా ఉన్న రెండు కార్లను ఆపి తనిఖీ చేశారు. కారులో ఉన్న నిందితులు పారిపోయేందుకు ప్రయత్నించారు. వారిని పట్టుకుని విచారించారు. ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేసిన రెండు కార్లలో 17 గంజాయి ప్యాకెట్లు ఒక కారులో 9, మరో కారులో 8 లభించాయి. 17 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని ఆరుగురిని అరెస్టు చేశారు. వారి నుంచి 75 కిలోల గంజాయి, 8 సెల్‌ఫోన్లు, 2 కార్లు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా కోదాడ కేసులో దొరికిన మహారాష్ట్ర కు చెందిన నిందితుడు మీరగానే ప్రభాకర్ రోడ్ ఖరీదైన కార్లను ఉపయోగిస్తూ కారును వెనక సీటు కింది భాగంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇనప పెట్టెలో గంజాయి ప్యాకెట్లు రవాణా చేస్తున్నాడు. తనకు తెలిసిన వారు వద్ద కారు తీసుకొని ఒడిశా లోని సీలేరు ఏరియా లో ఒక సారి గంజాయి కొనుగోలు చేసికొని భద్రాచలం మీదుగా పట్టుకొని వెళ్ళి కొంత డబ్బు సంపాదించాడు. తనకు తెలిసిన వారి వద్ద కారును తీసుకొని 2023 జూన్ నెలలో సీలేరు వద్ద గంజాయి తీసుకొని వెళ్తుండగా మార్గమధ్యలో రంపచోడవరం పోలీసు వారు అతనిని, తురక ప్రతాప్ కుమార్ , ముప్వల శ్రీనుబాబు లను పట్టుకొని అరెస్ట్ చేసి రాజమండ్రి జైల్ కు పంపగా జూన్-2023 నుండి ఫిబ్రవరి -2024 వరకు జైల్ లో వున్నాడు. అక్కడ జైలులో పరిచయం అయినా ఆకాష్, ద్వారా దాదా అనే వ్యక్తి పరిచయమయ్యాడు . దాదా చెప్పిన విధంగా పలాసలోని హైవే పక్కన అడ్రస్ వద్దకి వెళ్ళగానే దాదా ఫోన్ చేసి అక్కడ గంజాయి లోడుతో ఉన్న కారు ఉన్నదని , "కీ" దానికే ఉన్నదని ఎవరికి అనుమానం రాకుండా అట్టి కారు తీసుకొని రమ్మని చెప్పాడు. తర్వాత 16.11.2024 రోజు సాయంత్రము 05:00 గంటలకు కారు ను పలాస నుండి విశాఖపట్నం, విజయవాడ మీదుగా వస్తూ మార్గ మధ్యలో పోలీసుల కంట పడకుండా నెమ్మదిగా తప్పించు కుంటూ వస్తుండగా మార్గమధ్యలో 17.11.2024 రోజున సాయంత్రము 05:30 గంటలకు కోదాడ దగ్గరలో గల చిమిర్యాల క్రాస్ రోడ్ వద్దకు చేరుకున్నాడు. ఈ క్రమంలో నమ్మదగిన



సమాచారంతో కోదాడ రూరల్ పోలీసువారు వాహనాలను తనిఖీ చేస్తుండగా కారులో 9,25,000 విలువ గల37.460 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని ప్రభాకర్ ని అరెస్ట్ చేశారు.నింధుతులపై నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోఫిక్ సబ్ స్టాన్స్ యాక్ట్ 1985 ప్రకారం సూర్యాపేటలో, కోదాడ రూరల్ లో కేసు నమోదు చేసినట్టు ఎస్పీ తెలిపారు. మొత్తం రెండు కేసుల్లో సుమారు 28 లక్షల విలువగల గంజాయి, 11 లక్షల విలువగల 3 కార్లు, 9 సెల్ ఫోన్స్ సీజ్ చేసి 7 గురు నింధితుల రిమాండ్ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రెండు కేసుల్లో ఏడుగురు నింధితులను పట్టుకోవడంలో కేసులు దర్యాప్తు చేయడంలో భాగా పని చేసిన డీఎస్పీ లు రవి, మట్టయ్య,సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శివ కుమార్, కోదాడ రూరల్ సిఐ రజిత రెడ్డి, సూర్యాపేట పట్టణ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, యస్సై లు శ్రీకాంత్, కోదాడ రూరల్ యస్సై అనిల్ రెడ్డి, సూర్యాపేట టౌన్ యస్సై గోపి కృష్ణ, యస్సై నవీన్,సీసీఎస్ సిబ్బంది, సూర్యాపేట పట్టణ, కోదాడ రూరల్ సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించి రివార్డ్స్ అందించారు. ఈ సమావేశంలో డిఎస్పీ లు రవి, మట్టయ్య,సిఐ లు రాజశేఖర్, రజిత రెడ్డి, శివ కుమార్,యస్సై లు అనిల్ రెడీ, శ్రీకాంత్, నవీన్ పాల్గొన్నారు.

29న సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-పెన్‌పహాడ్



సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభల సందర్భంగా నవంబర్ 29న గాంధీ పార్కులో జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.సోమవారం అనాజిపురం గ్రామంలో మహాసభ కరపత్రాన్ని వారు విడుదల చేసి మాట్లాడారు. నవంబర్ 29న సూర్యాపేట జిల్లాకేంద్రంలోని గాంధీపార్క్‌లో వేలాది మందితో బహిరంగ సభ జరుగుతుందన్నారు. బహిరంగ సభకు అనాజిపురం గ్రామం నుండి వందలాది మందిని సమీకరణ చేస్తున్నట్లు చెప్పారు.12 ఏండ్ల తర్వాత సూర్యాపేట పట్టణంలో సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. నవంబర్ 29న గాంధీ పార్క్‌లో జరిగే బహిరంగ సభకు పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకారత్, బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి హాజరవుతున్నారని తెలిపారు. నవంబర్ 30, డిసెంబర్ 1 తేదీలలో ప్రతినిధులతో సుమంగళి ఫంక్షన్ హాల్లో మహాసభలు జరుగుతాయని చెప్పారు. ఈ మహాసభల విజయవంతానికై ప్రజలంతా ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు లక్కపాక ముత్తయ్య, గ్రామశాఖ కార్యదర్శి వెంపటి లక్ష్మయ్య, శ్రీరాములు, ప్రమీల, శ్రీకాంత్, బుల్లికొండ లింగయ్య, లక్ష్మయ్య, నెమ్మాది రాములు, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

వరి కొయ్యలను కాల్చొద్దు

నవతెలంగాణ-తిరుమలగిరి

వరి కోయ్యలను కాలిస్తే పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు అన్నారు. తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో సోమవారం ఓ రైతు వరి కోయ్యలు కాలబెట్టడం వల్ల జరిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కొయ్యలను కాల్చడం వల్ల విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుందని, ముఖ్యంగా నత్రజని, పాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం దిగుబడి తగ్గుతుందని, భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయని అన్నారు. అదేవిధంగా పంటలకు అవసరమైన ఖనిజలవణాలు దెబ్బతింటాయని, అనేక రకాల సూక్ష్మజీవులు జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉందని దీంతో ప్రకృతి సమితి దెబ్బతిని పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు. వరి కొయ్యలు నేలలో కలియ దున్నడం వల్ల సేంద్రియ కర్బన శాతం పెరిగి దిగుబాటు 5 నుండి 10 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని దుక్కి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్పేట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయని ఫలితంగా డిఏపి వాడకం సగం వరకు తగ్గుతుందని అన్నారు. కొయ్యలు కలియ దున్నితే ఎకరాకు దాదాపుగా టన్ను ఎరువు తయారవుతుందన్నారు. మొక్కలకు 2 శాతం నత్రజని, 4శాతం పాస్పరస్ అదనంగా అందుతుందని వీటితోపాటు జింకు, మాంగనీస్, ఇనుము, క్యాల్షియం లాంటి సూక్ష్మ పోషకాలు అంది పంటకు మేలు చేకూరుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఏఈవో వెంకటరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రులను బలోపేతం చేయాలి

- ప్రయివేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడీని అరికట్టాలి.పిఓడబ్ల్యు
- పివైఎల్-పీడీఎస్యు డిమాండ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ప్రయివేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వాస్పత్రులను బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మారసాని చంద్రకళ, కొత్తపల్లి రేణుక లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్ లో ప్రభుత్వ హాస్పిటల్స్ నూ బలోపేతం చేయుటకు, ప్రయివేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడీని అరికట్టేందుకు పివైఎల్, పిఓడబ్ల్యు రాష్ట్రవ్యాప్తంగా దశలవారీ ఉద్యమానికి సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మారసాని చంద్రకళ, కొత్తపల్లి రేణుకలులి మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రయివేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారని వారు అన్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న ప్రయివేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఇష్టా రాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. టెస్టుల పేరుతో, మందుల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని, అలాగే హెల్త్ ఇన్స్యూరెన్స్‌లో అవకతవకలు జరుగుతున్నాయని దీనిపై ప్రభుత్వం విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని అన్నారు. డయాగ్నొస్టిక్ సెంటర్లపై మెడికల్ మాఫియాపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని కోరారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఖాళీగా ఉన్న డాక్టర్స్, నర్సులు, ల్యాబ్ టెక్నిషియన్స్ పోస్టులు భర్తీ చేయాలి అన్నారు. హాస్పిటల్స్‌లో అన్నిరకాల వైద్య పరీక్షల సౌకర్యం కల్పించాలి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిని కలెక్టర్ ఎన్ని సార్లు సందర్శించినా తీరు మారడం లేదన్నారు. దీంతో రోగులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తక్షణమే హాస్పిటల్స్‌లలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి అన్నారు. ప్రాథమిక, ఏరియా హాస్పిటల్స్లో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలి. ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేసి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడీని అరికట్టేందుకు పి.వై.ఎల్, పి.ఓ.డబ్ల్యు రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఉద్యమం నిర్వహిం చనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి సంతోషి మాత, జిల్లా నాయకులు ఐతరాజు పద్మ, కట్ట కల్పన,రేణుక, పివైఎల్ నాయకులు జాన్ సుందర్, రమేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- సన్నరకం ధాన్యంకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్
- ఎన్‌డీసీఎంఎస్ చైర్మెన్ బోళ్ల వెంకట రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

సన్నరకం ధాన్యం కొనుగోలు చేసేందుకు రైతులకు అందుబాటులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌డీసీఎంఎస్ చైర్మెన్ బోళ్ల వెంకటరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని టేకుమట్ల గ్రామంలో ఎన్‌డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు రైతులు పండించిన సన్నరకం దాన్యంకు మద్దతు ధరతో పాటు బోనస్ ఇచ్చేందుకు సన్న రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం తేమ శాతం 17 ఉండే విధంగా రైతులు సన్న రకం ధాన్యాన్ని ఆరబెట్టుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. ఎ, గ్రేడ్ ధాన్యానికి రూ.2320, సాధారణ రకం ధాన్యానికి 2300 ఇవ్వడంతో పాటు క్వింటాకు రూ. 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం ను విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలని కోరారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గట్టు శ్రీనివాస్, సందీప్‌రెడ్డి, కేతేపల్లి మాజీ ఎంపీపీ శేఖర్, సెంటర్ ఇంచార్జ్ దాసరి శ్రీను, బొడ్డు నరేష్, బొడ్డు రాంబాబు, పోకల వరుణ్, నక్క లింగయ్య, సూరారపు వెంకటయ్య, సందీప్, శంకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్

నవతెలంగాణ-మునగాల



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని బీఆర్ఎస్ నాయకులు, ఆకు పాముల సింగిల్ విండో చైర్మెన్ వల్లపురెడ్డి రాంరెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర ప్రజల సమ స్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. కాంగ్రెస్ నాయకులు రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు.ఆ పార్టీ ఎన్నికలకు ముందు అనేక వాగ్దానాలు చేసి ప్రజలను మభ్య పెట్టిందని మండిపడ్డారు. రైతు భరోసా పథకం కింద రైతులకు కౌలురైతులకు రూ.15వేలు, వ్యవసాయకూలీలకు ఏటా రూ.12 వేలు, మహా లక్ష్మీప థకం కింద మహిళలకు నెలకు రూ.2500, వృద్ధులకు రూ.4వేలకు పెంక్షన్ పెంపు, రూ.2 లక్షల రుణ మాఫీ, తులం బంగారం వంటి హామీలను రేవంత్‌రెడ్డి సర్కార్ తుంగలో తొక్కిందని విమర్శించారు. సన్నరకం వరిధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామనడం పెద్ద బూటకమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విధా నాలతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన వాగ్దానాలన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న బీజేపీ

నవతెలంగాణ-గరిడేపల్లి



అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పెట్టి మనువాదన్ని అమలు చేస్తున్న బీజేపీని ప్రజలు తరిమి కొట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్‌కె యాకుబ్ అన్నారు. సోమ వారం మండలపరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో గల పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం దోసపాటిభిక్షం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారులకు వచ్చిన బీజేపీ ప్రభుత్వం సావుదప్పి కన్నులొట్టబోయి గెలిచిందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేట్ అనుకూల విధానాలు ప్రజా వ్యతిరేకవిధానాలు అమలు చేస్తూ రైతులు,కార్మికులు, విద్యార్థి మేధావులపై కక్షపూరిత చర్యలు కొనసాగిస్తుందన్నారు.బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడిచి మనువాద సిద్ధాంతం అమలు పరుస్తూ మహిళలు ,దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో విఫలమైందన్నారు. ఈనెల 29న సూర్యాపేటలో జరగబోయే మహాసభ కు ప్రజలు ఆర్థికంగా సహాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బి. శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, రాయిరాల శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ ఏనాల సుశీల, మీసాల మట్టయ్య, మండల సైదులు దోసపాటి భిక్షం పాల్గొన్నారు.

ప్రజలు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్

ప్రజలు భక్తి భావాన్ని పెంపొందించుకొని మానసిక ప్రశాంతత పొందాలని స్థానిక ఎంపీటీసీ పన్నాల రమ మల్లారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ పార్వతి సమేత శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక సోమవారం సందర్భంగా మహిళలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వ్యవసాయ క్షేత్రం వద్ద ఉన్న ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు బద్దం జ్యోతి మాసిరెడ్డి పూలమ్మ యాస మంజుల ఆకుల మమత యాస సంతోష సామ మంజుల కొమురెల్లి సంగీత యాస జ్యోతి సామ గంగమ్మ లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు

సీపీఐ(ఎం) టూ టౌన్ కార్యదర్శిగా పిండిగ నాగమణి

నవతెలంగాణ-సూర్యాపేట



సీపీఐ(ఎం) సూర్యాపేట టూ టౌన్ కార్యదర్శిగా రెండో వార్డు కుడకుడకి చెందిన పిండిగ నాగమణి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి తెలిపారు. సోమవారం స్థానిక ఎంవీఎన్ భవన్‌లో జరిగిన సీపీఐ(ఎం) సూర్యాపేట టూ టౌన్ మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ కార్యదర్శి నాగమణితో పాటు నూతన కమిటీ సభ్యులుగా బత్తుల వెంకన్న,మొకర్ల వెంకన్న, ఉయ్యాల నగేష్,బోళ్ళ వెంకట్రెడ్డి, మండల్ రెడ్డి వెంకట్ రెడ్డి,కోట సృజన, చిత్రం భద్రమ్మ, దశరథ, కామ్రేడ్ శ్రీనివాస్, రమణలతో పాటు మరొకరిని కో ఆప్షన్‌గా ఎన్నుకోవడం జరిగిందనీ కోట గోపి తెలిపారు.

స్వాములకు అన్నదానం ఏర్పాటు

కోదాడరూరల్: స్వాములకు అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ రోడ్డు బైపాస్ పక్కన స్వర్గీయ రమేష్‌నాయుడు (బ్రదర్స్) స్థలములు నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్నిధానంలో అన్నదానాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ అన్నదాతగా జిల్లా కోర్టు సూపరింటెండెంట్ దంపతులు విజయభాస్కర్‌రెడ్డి, రజిని దంపతులు అన్నదాతలుగా వ్యవహరించారు. 400 మంది అయ్యప్ప, శివ స్వాములకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటసూర్యారెడ్డి పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లా మూడోవ మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కోదాడటౌన్

ఈనెల 29న సూర్యాపేటలో జరిగే సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయాలని అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్య నారాయణ సోమవారం కోరారు.మూడు రోజులపాటు జరగనున్న మహా సభలకు రాష్ట్ర జాతీయ నాయకులతో పటు అనేకమంది పాల్గొంటారని పేర్కొన్నారు.అనంతరం జిల్లా మహాసభ కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో జుట్టుకొండ వీరయ్య, సాదే కోటేశ్వర్‌రావు, వెంపటి శ్రీను, షేక్ కబీర్దాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులను రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రైతులను, వినియోగదారులను తూకం విషయంలో మోసం చేస్తే కఠినచర్యలు తప్పవని తూనికలు, కొలతల జిల్లా అధికారి కందగట్ల వెంకటేశ్వర్లు అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో సోమవారం శ్రీమల్లికార్జున జిన్నింగ్ మిల్లు వే బ్రిడ్జి కంట, మండలంలోని శారాజిపేట గ్రామంలోని శ్రీనిధి జిన్నింగ్ మిల్‌లో వేబ్రిడ్జి కాంటాలను అకస్మికంగా తనిఖీ చేశారు. కాంటాలను క్రాస్ చెక్ చేశారు.రైతుల సమక్షంలో కాంటాలను చెక్ చేసి మోసాలు జరిగే తీరు గురించి వివరించారు. కాంటాలలో ఎలాంటి లోపం లేదని వివరిస్తూ కలెక్టర్‌కు నివేదిక సమర్పించినట్టు చెప్పారు. వినియోగదారులను రైతులను మోసం చేసే విధంగా ఎవరు ప్రవర్తించినా చట్టబరమైన చర్యలు ఉంటాయని, ప్రభుత్వం గుర్తించిన కాంటాను, బాట్లను మాత్రమే వినియోగించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తూనికలు కొలతల అధికారులు, శ్రీ మల్లికార్జున, శ్రీనిధి, కాటన్‌మిల్లు సిబ్బంది పాల్గొన్నారు.

కుటుంబ సర్వేను తనిఖీ చేసిన జెడ్పీ సీఈఓ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మండలంలోని అనంతారం గ్రామంలోని జరుగుతున్న ఇంటింటా సమగ్ర కుటుంబసర్వేను జెడ్పీ సీఈఓ ఎస్.శోభారాణి తనిఖీ చేశారు.సర్వేను జరుగుతున్న తీరును పరిశీలించి రికార్డులను పరిశీలించారు.అనంతరం కొను గోలు కేంద్రాన్ని పరిశీలించారు. నాణ్యతా ప్రమా ణాలను పరిశీలించారు. రైతులను వివరాలు అడిగి తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్సింగరావు, సిబ్బంది పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వేముల వీరేశంకు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి



యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా నియా మకానికి సహకరించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను గ్రంథాలయ చైర్మెన్ అవైస్ చిస్తీ సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అవేస్ చిస్తీకి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.

చిత్రలేఖనం పోటీలు

నవతెలంగాణ-భువనగిరి

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రగ్రంథాలయంలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటరీ క్లబ్ చైర్మెన్ కరిపే నర్సింగరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల బగాయాత్ ప్రధాన ఉపాధ్యాయులు సిహెచ్ సత్యనారాయణరెడ్డి,ఆర్టిస్టు ఆవుల వినోద్ పాల్గొన్నారు. ముందుగా సరస్వతి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. గ్రంథాలయ అధికారి టీ.మధుసూదన్‌రెడ్డిఅధ్యక్షతన జరిగిన సమావేశంలో అతిథులందరూ ప్రసంగించి పోటీలను ప్రారంభించారు. పోటీలకు బగాయాత్ హైస్కూల్, బీచ్‌స్మైల్ స్కూల్, గంజి హైస్కూల్,గర్ల్స్ హైస్కూల్, మైనారిటీ గురుకుల, సోషల్ వెల్ఫేర్, బీసీ గురుకుల, జూనియర్ కాలేజ్ హైస్కూల్ పాఠశాలల నుండి 75 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జంపాల అంజయ్య,మాటూరి బాలేశ్వర్, ఉపాధ్యాయులు, కే.శ్రీనివాస్, పురుషోత్తంరావు, రమేష్, లైబ్రేరియన్స్ సిహెచ్ రుకోధర్,టి యాదగిరి, స్వామి గ్రంథాలయ ఉద్యోగులు కావ్య, శ్రీనివాస్, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

జాని కుటుంబానికి బియ్యం అందజేసిన రేగు సిద్ధులు

నవతెలంగాణ-రాజపేట

రాజాపేటకు చెందిన మహమ్మద్ జానీ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆ కుటుంబానికి సోమవారం రేగు సిద్ధులు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రేగు సిద్ధులును అభినందించారుఈ కార్యక్రమంలో మిత్రులు సంగం మధు, గొలనుకొండ భిక్షపతి, గుర్రం శ్రవణ్, కాకల్ల భరత్, గుంటి రాజయ్య, చిన్నం శశి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పాముకుంట ప్రాథమిక పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం పాముకుంట ప్రాథమికపాఠశాలలో బాలల దినోత్సవ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు వివిధ వేషధారణలతో, సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు దేశ నాయకుల వేషధారణలో పాఠశాలకు వచ్చారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో పీఏసీఎస్ చైర్మెన్ పులమ్మ ,పాఠశాల హెచ్‌ఎం మాలతి, ఉపాధ్యాయులు ధనలక్ష్మి బాలరాజు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చేనేత సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కటకం వెంకటేశ్

నవతెలంగాణ-రాజపేట



రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన కటకం వెంకటేష్ తెలంగాణ రాష్ట్ర చేనేత విభాగం ఉపాధ్యక్షులుగా నియ మితులయ్యారు. ఆదివారం గజ్వేల్‌లో నిర్వహించిన మొదటి సమావేశంలో నియామకపత్రాన్ని రాష్ట్రఅధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ చేనేత పరిశ్రమ అభివృద్ధికి ధనవంతు కృషి చేస్తానని, హక్కుల కోసం పాటుపడతానని, తన ఎంపికకు సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

అయ్యప్ప స్వామి దేవాలయంలో పడిపూజ

నవతెలంగాణ-భువనగిరి

శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలోఈరోజు పడిపూజ చేసిన స్వాములు శ్రీ చిగుర్లపల్లి చంద్రయ్యగౌడ్(18వ యాత్ర సందర్భంగా) వారిని ఆలయ కమిటీ సభ్యులు సోమవారం సత్కరించారు. అనంతారం .శ్రీ మొట్టె రాకేష్ అండ్ ఫ్యామిలీ ఉప్పల్ ఆర్ నరేంద్ర శర్మ పంతులు ఆధ్వర్యంలో ఘనంగా పడిపూజ నిర్వహించారు.అయ్యప్ప స్వాములకు 600 మందికి అన్నప్రసాదం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి దిడ్డిసత్యం గురుస్వామి, కోశాధికారి శ్యాంసుందర్ ఘటాని ఆర్గనైజింగ్ సెక్రెటరీ చీకటిమల రాములు గురుస్వామి, ఉపాధ్యక్షులు చింత రవి, సభ్యులు పోకల సోమన్న, జీడిగం లక్ష్మయ్య, సుగుల్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

29న మదర్ సాహెబ్ ఉర్సు ఉత్సవాలు

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆస్థాన, హజరత్, సయ్యద్, అహ్మద్, బదియుద్దీను ,పీరు కుత్బుల్ జిందాషా ,మదర్ సాహెబ్ ఉర్సు ఉత్సవాలు, ఈనెల 29వ తేదీన నిర్వహించనున్నట్లు , ఉత్సవ నిర్వాహకులు బీజాని మధుకుమార్ మండల కేంద్రంలో సోమ వారం విలేకర్లకు తెలిపారు. ఉత్సవాలు విజయవంతం చేయాలని కోరుతూ ,ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్యగౌడ్‌తో నివాసం వద్ద కరపత్రం ఆవిష్కరింపజేశారు. గంధం ఊరేగింపుగా కాటమయ్యనగర్‌లోని మదర్, బీజాని మధుకుమార్ ఇంటి నుండి రామసముద్రం బైపాస్‌రోడ్‌లో దర్గా వరకు నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 4:30 గంటలకు దంబాల్, 6 గంటలకు కావాలి, కార్యక్రమం నిర్వహించబడుతుంది అని చెప్పారు. ఆదివారం అమావాస్య రోజున దర్గా వద్ద దీపారాధన,చిరాక నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.మధ్యాహ్నం రెండు గంటలకు జికార్ ప్రార్థన ఉంటుందని భక్తులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



వ్యవసాయకార్మికులకు కనీసవేతనం చెల్లింపు అమలు కావాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం చట్టం ప్రకారం చెల్లింపు అమలు కావాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం సీపీఐ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చౌడబోయిన పరశురాములు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈనెల 20 తేదీన వ్యవసాయకార్మికసంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. కూలీల హక్కుల సాధన కొరకు ఉద్యమిస్తామన్నారు. ఉపాధి పని బందు పెట్టడం వల్ల చాలామంది కూలీలు, వేరే గ్రామాలకు పత్తివేరటానికి ఆటోల పైన వందల మంది వెళు న్నారన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి ఉపాధి పనిని వ్యవసాయపనులకు అను సంధానం చేసేందుకు కృషి చేయాల న్నారు.ఈ కార్యక్రమంలో గిరబోయిన స్వామి, దారవోదయ బాలమణి పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు మంచి జరుగుతుంది

- సినిమా ఫోటోగ్రఫీ, రోడ్డుభవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-మోత్కూర్

పదేండ్లలో సోనియాగాంధీ తెలంగాణ పిల్లల వాళ్ల ఆత్మ బలిదానాలు కానీ, సకలజనుల సమ్మె కాని, కాంగ్రెస్ ఎంపీలు, మాలాంటి ఎమ్మెల్యే కొట్లాడితే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని,తమ ప్రభుత్వంలో ప్రజలకు మేలు జరుగుతుందని సినిమా ఫొటోగ్రఫీ,రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అన్నారు.సోమవారం మోత్కూరు మున్సిపల్‌కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని దోచుకుతిన్నాడే తప్ప ఆయన చేసిందేమీ లేదన్నారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని, డబుల్ బెడ్ రూమ్ ఇస్తానని, కేజీ టు పీజీ విద్య అమలు చేస్తానని అబద్దాలు ఆడుతూ. మొదటి హామీ దళితుని ముఖ్యమంత్రి చేస్తానని లేకుంటే తన తలనరుక్కుంటానని అన్నాడని, మేము అలాంటి హామీలు ఇవ్వలేదన్నారు. ఆరుగ్యారంటీలు అమలు ఇచ్చామనిదాంట్లో ఒకటి రెండు మిగిలిపోయాయని, ఇవ్వని హామీ, గ్యారంటీ మూసి శుద్ధీకరణ చేసి నల్గొండ ప్రజలను కాపాడుతామన్నారు.కొంచెం



ఆలస్యమైన అన్ని పనులు చేస్తామన్నారు.గతంలో ఉన్న ఎమ్మెల్యే, మంత్రి, ఇసుక అమ్ముకున్నాడే తప్ప ఆయన చేసింది ఏమీ లేదని, ఇసుక అమ్ముకొని రోడ్లు కరాబ్ చేస్తే నేను ఆర్ ఎన్ బి మినిస్టర్ గా ఉండిరోడ్లు వేయిస్తున్నానని నేషనల్ హైవే భద్రాచలం వరకు సాంక్షన్ చేయించానని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు వారం పది రోజుల్లో జీవో ఇస్తామని, ఇంటికి 5 లక్షల రూపాయల లెక్క ఆ ఇండ్లకు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నామని, తుంగతుర్తి నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం చేస్తున్నామన్నారు.మోత్కూర్‌కు వచ్చే రోడ్డు కూడా వారం పది రోజుల్లో పూర్తి చేస్తామని, మోత్కూర్ నుంచి, గుండాలకు వెళ్లే బిడ్జిని వెడల్పు చేయిస్తామని, ప్రతి ఇంటికి మంచినీటి ఇచ్చే విధంగా చూస్తున్నామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతులకు రుణమాఫీ, ఉద్యోగాలు, ఇస్తున్నామని, గతంలో వున్నా కేసీఆర్ పేదలకు ఉచిత విద్యుత్ ఇచ్చే ఆలోచన వచ్చిందా అన్నారు.ప్రాజెక్టుల పేరుతోదోచుకుతిన్నాడే తప్ప, పేదవాళ్లకు చేసింది ఏమీ లేదన్నారు.మోత్కూర్‌తో పాటు పలు గ్రామాలలో మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని తెలిపారు.కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎన్నికలు ఎప్పుడు పెట్టిన వాటికీ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పైళ్ళ సోమిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చివరి గిరిజ వరకు వడ్లను కొనాలి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ఆరుగాలం కష్టపడి పండించిన వడ్లను రైతులను ఇబ్బందిపెట్టకుండా చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం చౌటుప్పల్ మండలంలోని పంతంగిలో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలుకేంద్రాన్నికలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తెచ్చే ధాన్యం ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.రైతులు పండించిన ధాన్యం తేమశాతాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.రైతుల వివరాలు ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు,రైతులు పండించిన ధాన్యం మిల్లులకు ఆరబెట్టుకొని తేవాలని,మిల్లర్లు వచ్చిన ధాన్యాన్ని త్వరగా దించుకొని రైతులకు ట్రక్‌షీట్ తొందరగా ఇవ్వాలని ఆదేశించారు.తూకంలో జాప్యం జరిగితే చర్యలు తప్పవన్నారు.తూకం వేసిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు



తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేసి రైతుల ఖాతాల్లో సకాలంలో డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు.రైతులను ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద కొనుగోలు ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి తహసీల్దార్ హరికృష్ణ వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు,పీఏసీఎస్ కార్యదర్శి వై.రమేశ్,తదితర అధికారులు పాల్గొన్నారు.

అగ్రికల్చర్ ఆఫీసులో కనీస వసతులు కల్పించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-మోటకొండూర్

మండలకేంద్రంలోని ఉన్న అగ్రికల్చర్ ఆఫీసును సోమవారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు.అక్కడ ఉన్న సమస్యలను పరిశీలించి గుర్తించారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి రైతులు రావడం ఇక్కడ కనీసం మంచినీటి వసతి గాని మహిళా రైతులు మహిళా అధికారులకు కానీ వాష్‌రూమ్ సదుపాయం లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.తక్షణమే అగ్రికల్చర్ ఆఫీసులో మౌలికసదుపాయాలు కల్పించాలని కలెక్టర్‌ను, ఎమ్మెల్యేను,మండలప్రభుత్వాధికారులను కోరుతున్నామని తెలిపారు.రైతులకు ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన హామీలు రైతు భరోసా తక్షణమే అమలు చేయాలని, కొత్త రైతులకు రైతుభరోసా కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న రైతు బీమా



డబ్బులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు,మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు, టౌన్ కార్యదర్శి వడ్డెబోయిన మహేందర్, చెరుకు అనిల్, చీరాలఉపేందర్, బందెల పోచయ్య, వంగపల్లి సాయిలు,తదితరులు పాల్గొన్నారు.

నూతన వస్త్రధారణ వేడుకల్లో ప్రభుత్వ విప్

నవతెలంగాణ-బొమ్మలరామరం

బొమ్మలరామారం మండలంలోని తుంకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మన్నెం నరేందర్‌రెడ్డి శ్వేత కుమార్తెల నూతన వస్త్రధారణ వేడుకల్లో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పెన్షనర్ల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టీఏపీఆర్‌పీఏ)యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు కడారి రమేష్, బొమ్మకంటి బాలరాజు మండలకేంద్రంలో సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తేదీ:19న ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయం ఎదుట, రాష్ట్ర ప్రభుత్వం, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

దివిస్ చేయూత అభినందనీయం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగారం అల్లాపురం జిల్లా మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు దివిస్ సీఎస్ఆర్ నిధులతో డాక్టర్ జయంత్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ మండల విద్యాధికారి గురువారావు మాట్లాడుతూ చౌటుప్పల్ మండలంలో ప్రభుత్వ పాఠశాలకు దివిస్ యజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు.విద్యార్థులకు హెల్త్‌చెకప్ నిర్వహించి మందులను అందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, దివిస్ ప్రతినిధులు సాయి కృష్ణ,వంశీ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రేపు తెలంగాణ ప్రెస్‌అకాడమీ చైర్మెన్ రాక

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మెన్ కె.శ్రీనివాస్‌రెడ్డి బుధవారం చౌటుప్పల్ పట్టణంలో విలేకర్ల ఆత్మీయ సమ్మేళానికి వస్తున్నారని ఐజేయూ యాదాద్రిభువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు దోనూరి రాంరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ మండలంలోని ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులంతా సకాలంలో హాజరవ్వాలని తెలిపారు.

ప్రశాంతంగా టీజీపీఎస్సీ గ్రూప్ -3 పరీక్షలు

నవతెలంగాణ-భువనగిరి

జిల్లావ్యాప్తంగా టీజీపీఎస్సీ గ్రూప్ 3 పరీక్షలు ఆది, సోమవారలు ప్రశాంతంగా జరిగాయి.మొత్తం 3 పేపర్లకు ఈ పరీక్షలు నిర్వహించారు. నవంబరు 17న ఉదయం సెషన్‌లో 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ 1 పరీక్ష, అదేరోజు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ 2 పరీక్ష జరిగింది.ఇక నవంబర్ 18న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ 3 పరీక్ష నిర్వహించడంతో మూడుపేపర్లకు పరీక్షలు పూర్తయ్యాయి.మొత్తం 1,365 గ్రూప్ 3 సర్వీసు పోస్టుల భర్తీకి గానూ ఈ రాతపరీక్షలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 15కేంద్రాల్లో ఈ పరీక్షలు జరిగాయి. అయితే వ్యాప్తంగా మొత్తం 6043 మంది అభ్యర్థులు గ్రూప్ 3కి దరఖాస్తు చేయగా.. వారిలో పేపర్ 1 పరీక్షకు 3098 మంది, 51.26 ,పేపర్ 2 పరీక్షకు 3094 మంది, 51.19శాతం, సోమవారం జరిగిన పేపర్-3 పరీక్షకు 3073 మంది 50.85 శాతం హాజరయ్యారు.అంటే తొలిరోజు మొత్తం కలిపి 50.85 శాతం హాజరు నమోదైందని టీజీపీఎస్సీ తెలిపింది.



సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటును నిలుపుదల చేయాలని వినతి

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండల కేంద్రంలో నిర్మిం చతల పెట్టిన అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని నిలుపుదల చేసే విధంగా కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరుతూ బీజేపీ మండల శాఖఅధ్యక్షులు పల్లపుపుల్లయ్య ఆధ్వర్యంలో సోమవారం మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను ఆయన నివాసంలో కలుసుకొని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పల్లపు దుర్గయ్య మాట్లాడుతూ సిమెంట్రి ఫ్యాక్టరీ ఏర్పాటును మండల ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని, బీజేపీ ప్రజలకు మద్దతుగా నిలవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారని ఎంపీ దృష్టికి తెచ్చామన్నారు.పజా వ్యతిరేకతను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. రామన్నపేట మండలకేంద్రానికి విచ్చేసి ప్రజలకు మద్దతుగా భరోసా ఇవ్వాలని ఎంపీని కోరినట్లు తెలిపారు. కరోనాకు ముందు రామన్నపేట రైల్వే స్టేషన్లో 9 రైళ్లు నిలిచేదని, కరోనా తర్వాత స్థానిక రైల్వేస్టేషన్‌లో ఒకటి, రెండు మినహా ఏ రైలు ఆగడం లేదని తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్‌ను, ఇతర రైళ్లను ఆపాలని కోరామన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా కార్యవర్గ సభ్యులు బండ మధుకర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజ్‌కుమార్, కిసాన్‌మోర్చా మండల ప్రధానకార్యదర్శి భాషాకర్ల నరేందర్ రెడ్డి, రామన్నపేట వీహెచ్‌పీ ప్రఖండ నోముల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



9 నెలల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మధ్యాహ్న భోజన వంటకార్మికులకు 9 నెలల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించి మెస్‌చార్జీలను పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ కార్యాలయంలో నిరసన తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయ ఏఓ జగన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టిన మధ్యాహ్న భోజన పథక కార్మికులకు నెలకు రూ.10 వేల వేతనం ఇస్తామన్నారని, దానిని వెంటనే అమలు చేయాలని కోరారు. మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రయివేట్‌వ్యక్తులకు అప్పగించరాదని, అక్రమంగా కార్మికులను తొలగించరాదన్నారు. ప్రమాద బీమా పథకం అమలు చేయాలని, వయస్సు పైబడిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలివ్వాలని కోరారు. కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగుల గుర్తించాలని, సంవత్సరానికి రెండు జతల యూనిఫాం ఇవ్వాలని డిమాండ్ చేశారు.స్లాబ్ రేటు పెంచుతూ నిత్యావసర వస్తువులన్నింటిని కూడా సరఫరా చేస్తూ పిల్లలకు పౌష్టికాహారం కింద కోడిగుడ్డను కూడా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు,మధ్యాహ్నభోజనపథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాగులవసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్‌బేగం, నాయకులు గుర్రాలరాజమణి, అనసూర్య, సంధ్య, లక్ష్మీ, మమత, వీరాస్వామి, గౌసియా, వాణి, అండాలు, కృష్ణవేణి, సుగుణ పాల్గొన్నారు.



శత వసంతాలు విజయవంతం చేయాలి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

సీపీఐ 100 వసంత ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు కోరారు.సోమవారం మండలకేంద్రంలో ఆ పార్టీ కార్యాలయం నిర్వహించిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు.సీపీఐ ఏర్పడి డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూర్తికావస్తుందన్నారు.శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఎర్రజెండా పోరాటాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు బచ్చనవని గాలయ్య, పీఎస్ఎం రాష్ట్ర నాయకులు కే.శ్రీనివాస్,సీపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, నాయకులు చిలువేరు అంజయ్య,కలకొండ సంజీవ,వీరమల్ల యాదయ్య, మంచాల జంగయ్య,పల్లె మల్లారెడ్డి,సురవినరసింహ, పందుల యాదగిరి, గుండునరసింహ,బత్తుల శ్రీను,కరంటోతు మోత్యలచ్చు పాల్గొన్నారు.

కాంగ్రెస్సే దేశానికి రక్ష

- కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వెంకట్‌రాజారెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట



రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్య యుతంగా పాలనను సాగించే కాంగ్రెస్‌పార్టీనే దేశానికి రక్షా అని కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజారెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.రాహుల్‌గాంధీ నాయకత్వంలో జార్ఖండ్, మహారాష్ట్ర సహా వివిధ రాష్ట్రాలలో నిర్వహిస్తున్న ఉపఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం ఖాయమని జోస్యం చెప్పారు.బీజేపీ తన అనుబంధ సంఘాలు సోషల్ మీడియా వేదికగా అనేక అబద్ధపు ప్రచారాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. బీజేపీ ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు నమ్మరన్నారు. దేశాన్ని, రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడగలిగే శక్తి కాంగ్రెస్‌కు మాత్రమే ఉందని తెలిపారు. దేశంలోని ప్రజల మధ్య బీజేపీ వైషమ్యాలను సృష్టించిందని ఆరోపించారు.బీజేపీతో పాటు ప్రజావ్యతిరేక శక్తులను ఎండగడుతూ మహారాష్ట్రలో తెలంగాణ కాంగ్రెస్ తరపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు నిర్వహిస్తున్న ప్రచారానికి అక్కడి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు.2029 లో దేశ ప్రజలు భావి ప్రధానిగా రాహుల్‌గాంధీని చూడాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. తెలంగాణలో జరిగే స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్, బీజేపీలకు భంగపాటు తప్పదన్నారు. కాంగ్రెస్ దేశ ప్రజలకు సురక్షితమైన భద్రతను పరిపాలనను అందించే సత్తా ఉన్న పార్టీకే ఉందన్నారు.

మొదట ప్రతిపాదించిన స్థలంలోనే కోర్టు సముదాయ భవనం నిర్మించాలి

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట మండల కేంద్రంలో మొదట ప్రతిపాదించిన చోటనే నూతన కోర్టు సముదాయాల భవనం నిర్మించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు.ఆ పార్టీ మండల కార్యాలయంలో ఆ పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదట ప్రతిపాదించిన చోట కాకుండా నల్లగొండ జిల్లా చిట్యాల మండల శివారులో నిర్మించాలనే ఆలోచనలను విరమించుకోవాలన్నారు. మొదట కేటాయించిన రామన్నపేట పట్టణ శివారులోని కొమ్మాయిగూడెం దారిలోనే నిర్మించాలని కోరారు. నూతనంగా నిర్మించే భవనం ఏడుమండలాల ప్రజలకు సేవలు అందిస్తున్నందున, చిట్యాల శివారులో నిర్మిస్తే దూరమై ప్రజలకు ఇబ్బందిగా మారు తుందన్నారు.రామన్నపేటలో స్థానిక రెవెన్యూ శాఖ అధికారులు ఐదెకరాల భూమిని కేటాయించారని అక్కడనే నిర్మించాలని కోరారు. అభివృద్ధికి ఆమడదూరంలో ఉంటూ ఉన్న ప్రధాన కార్యాలయాలు ఒక్కొక్కటిగా తరలిపోతుంటే మళ్లీ నూతనంగా వచ్చిన కోర్టు భవనం పట్టణ శివారు ప్రాంతాలకు మార్చడం మండలాన్ని అభివృద్ధి పథంలో వెనుకడు వేయడమేనన్నారు. చిట్యాల శివారులో క్వారీ ఉండడం వల్ల వాయు, శబ్ద కాలుష్యం సమస్య తీవ్రంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, గన్నేబోయిన విజయభాస్కర్, ఎండి రషీద్, మేడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు ఉద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రాష్ట్రంలో పేద, మధ్యతరగతి వర్గాలైన బీసీ,ఎస్సీ,ఎస్టీ,ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఉద్య వైద్యం, ఉపాధి, భూమి, ఇండ్ల సమస్యలను పరిష్కరించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నల్లా నరేందర్ కోరారు.సోమవారం ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కె.గంగాధర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరికీ కేజీ నుంచి పేజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యని అందించాలని, ప్రజలందరి నాణ్యమైన ఉచిత వైద్యం అంధించాలని కోరారు. సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రాణాలను కాపాడాలన్నారు.ప్రతిగ్రామంలో ఆధునిక హాస్పిటల్‌ను నిర్మించాలని తెలిపారు. ప్రజలందరికీ చేసుకోవడానికి వారి అర్హతలను బట్టి ఉపాధిని కల్పించాలన్నారు. అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యం గల ఒక ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వినోద్‌యాదవ్, మహేష్ మహారాజ్, శ్రీకాంత్ మహారాజ్, శివ, రవి, అశోక్, సాయి, నరేందర్ పాల్గొన్నారు.

కాలేజీ ఫీజు కట్టిన ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ-చిట్యాల

పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్త బెల్లం ప్రవీణ్ అకాల మారణం చెందడంతో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేషం సోమవారం ప్రవీణ్ కూతురు కాలేజీ ఫీజ్ కోసం రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి పోకల దేవదాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, కనకదుర్గ గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, ఏర్పుల పరమేష్, దేశపాక రాజేష్, చెరకుపల్లి శ్రీశైలం, బొబ్బిలి రామ్ రెడ్డి, గంట శ్రీనివాస్ రెడ్డి, కుక్కల దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐడీ కార్డులు, బెల్టులు, టైలు పంపిణీ

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని పోతునూరు గ్రామానికి చెందిన పెండ్యాల వెంకటేశ్వర్ రావు గ్రామప్రాథమికోన్నత విద్యార్థులకు సోమవారం ఐడీ, కార్డులు, బెల్టులు, టైలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏంఈఓ తరిరాము మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో విద్యార్థులకు బెల్టులు, ఐడీ కార్డు, టై ఏర్పాటు చేయాలని లక్ష్యంతో మొదటగా ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాములు స్పందించి విద్యార్థులకు ఏర్పాటు చేసినందుకు అభినందించారు. ఉట్లపల్లి ప్రాథమిక పాఠశాల కొత్తలూరు,పూలగూడెం తూర్పు, గౌట్ పీస్ బస్టాండ్ ఫైలాన్ స్కూల్, ప్రాథమిక పాఠశాల తుంగతుర్తి, ప్రాథమిక పాఠశాల పెద్దవూర, ప్రాథమిక పాఠశాల పర్వేదుల ప్రాథమిక పాఠశాల, రామ్మూర్తి తండా ప్రధానోపాధ్యాయులు ఏర్పాటు చేస్తామని తెలిపినందున కృతజ్ఞతలు తెలిపారు.

ఆలేరు జల ప్రధాతగా..
బీర్ల ఐలయ్య



- కాలువల వెంట కదులుతున్న ఎమ్మెల్యే
- ఊరురా చెరువులు నింపడమే లక్ష్యం
- గంధమల్ల పూర్తి చేయడమే ధ్యేయంగా అడుగులు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

భగీరథుడు గురించి చరిత్రలో విన్నాం. అపర భగీరథుడి గురించి కళ్లారా చూస్తున్నాం. సాగు, తాగు నీరులేక అల్లాడుతున్న ఆలేరు ప్రాంత 'జల ప్రధాత'గా ఎమ్మెల్యే బీర్ల ఐల్లయ్య కాల్వల వెంట అడుగులేస్తున్నారు. నియోజకవర్గంలోని ఊరూరా చెరువులు నింపడమే లక్ష్యంగా.... గంధమల్ల రిజర్వాయర్‌ను పూర్తి చేయడమే ఆశయంగా ముందడుగు లేస్తున్నారు. తలాపున జలయాశయాల్లో నీళు ఉన్నా గత పాలకుల వివక్షతో దిగువనున్న ఆలేరు ప్రాంతం ఎడారి గానే ఉండిపోయింది. వర్షాభావం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి తాగు నీరు లేక పల్లెల గొంతెండుతుంది. పంట కాలువలు లేక బీడు భూములు పంటలకు నోచుకోలేదు. కరువు పరిస్థితిని జయించే లక్ష్యంతో మల్లన్న సాగర్ అనుసంధానంగా డీపీలు నిర్మించి ఆలేరు నియోజకవర్గంలోని చెరువులన్నీ నింపేలా పట్టు వదలని విక్రమార్కుడిలా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, పరుగులు పెట్టి పనిచేస్తున్నారు. ఇప్పటికే 60 చెరువులకు పైగా నీటితో నింపి ఊర్లకు జలకళ తెప్పించారు.

ప్రతి గ్రామానికీ సాగు నీరందించడమే లక్ష్యంగా ముందుకు

ఆలేరు నియోజకవర్గం భౌగోళికంగా ఎంతో విస్తీర్ణం కలిగి ఉన్నది. 8 మండలాలతో కూడిన నియోజకవర్గం సాగునీటి వనరులకు నోచుకోలేదు. దశాబ్ద కాలం పాటు పాలించిన గత పాలకులు ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా చూశారు తప్ప రైతాంగానికి సాగునీటిని ఇవ్వలేకపోయారు. 'ప్రగతే లక్ష్యం- ప్రజలే దైవం' గా భావించి ప్రజా నాయకుడిగా ఎమ్మెల్యే అయిన బీర్ల ఐలయ్య గత పాలకులకు భిన్నంగా సాగునీటి వనరులపై దృష్టి సారించారు. నియోజక వర్గం లోనీ అన్ని గ్రామలకు సాగు, తాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నారు. నియోజకవర్గంతో ఇతర ప్రాంతాలకు సాగునీరు అందించే అవకాశం ఉన్న గంధ మల్ల ప్రాజెక్టును పూర్తి చేసేందుకు పట్టుదలతో పని చేస్తున్నారు. జిల్లాకు చెందిన భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో సమన్వయంతో నియోజకవర్గం లో ఉన్న 8 మండలాల గాను ఇప్పటికే ఏడు మండలాల్లోని అనేక గ్రామాల్లో చెరువులను నీళ్ల తో నింపుతున్నారు. కొండ పోచమ్మ మల్లన్న సాగర్ రిజర్వాయర్ కిందే ఉన్న బొమ్మలరామారం తుర్కపల్లి మండలాల్లో మెజారిటీ చెరువు ల్లోకి గోదావరి నీళ్ల చేరాయి ఆలేరుకు జీవంగా ఉండే గంధమల్ల చెరువు నిండడంతో దాని కింద ఉన్న రాజాపేట అలేర్ యాదగిరి గుట్ట మండలాల్లోని మెజారిటీ చెరువులు నిండటంతో పాటు నియోజక వర్గం చివరి మండలాలు అయినా ఆత్మకూరు గుండాల వరకు వాగుల ద్వారా వెళ్లి అక్కడి చెరువులు కూడా నిండాయి నవాబ్ పెట్ రిజర్వాయర్ ద్వారా కూడా గుండాల మండలం లోని కొన్ని చెరువులకు తపాస్‌పల్లి ద్వారా రాజపేట చివరి గ్రామాలకు నీరు అందింది. ఆత్మకూరు బిక్కేరు వరకు చెరువు నింపుకోవడంతో రైతాంగం తో పాటు ప్రజల్లో హర్షం వ్యక్తం చేస్తున్నారు. అడుగంటిన చెరువులు నిండుకొని జలకల సంతరించుకోవడంతో బీడు భూములు... పచ్చిక బయళ్ళు సైతం పరవశిస్తున్నాయి.

సాగు నీటి రాకతో సకల లాభాలు

ఆలేరు నియోజకవర్గానికి సాగు నీరు రావడం తో సకల లాభాలు వచ్చే అవకాశం ఉంది. సాగునీరు అందితే పంటలు పండుతాయి. వ్యవసాయ ఆధారిత పనుల ద్వారా ఉపాధి కలుగుతుంది. వివిధ వృత్తిదారులకు కూడా జీవనోపాదులు మెరుగుపడతాయి. పాడి పరిశ్రమకు సంబంధించి పట్టుకొమ్మలా ఉన్న ఆలేరు ప్రాంతానికి సాగునీరు అందితే పశుపోషణ గణనీయంగా వృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయి. గొర్రెలు, మేకల పెంపకం కూడా మరింత వృద్ధి చెందుతుంది. తద్వారా నియోజకవర్గం లో అత్యధికంగా ఉన్న కురుమ గొల్లలకు మేలు



చేకూరుతుంది. మత్స్య సంపద పెరిగి మత్స్యకారులకు జీవనోపాధి లభిస్తుంది.

గంధమల్ల పూర్తే ధ్యేయంగా ముందుకు

ఇప్ప టి కైతే గోదావరి జలాలతో చెరువులు నింపిన గంధమల్ల ప్రాజెక్ట్ తోనే ఆలేరు సస్య శ్యామలం అవుతుందనిఎంఎల్ ఏ కాక ముందు నుండే బీర్ల ఐలయ్య వాదిస్తూ ప్రాజెక్ట్ నూ పూర్తి చేయాలని గత ప్రభుత్వం పై పెద్ద ఎత్తున పోరాటాలు కూడా నడిపాడు ప్రస్తుతం ఆయన ఎంఎల్ ఏ కావడం తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం తో ఇప్పటికే గంధమల్ల ప్రాజెక్టు పనులలో కదలిక మొదలైంది నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోగా ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసి తన ఆశయం నెరవేరేలా కృషి చేయడానికి బీర్ల ముందుకు కదులుతున్నారు.

ఎమ్మెల్యే కృషి కి ప్రజల హర్షం

గోదావరి జలాలతో నియోజకవర్గంలోని బీడు భూములను తడపడమే జీవిత లక్ష్యంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేస్తున్న కృషిని నియోజకవర్గం ప్రజలు హర్షిస్తున్నారు. గంధమల్ల పెండింగ్ పనులను పూర్తి చేసి ఆలేరు ప్రాంతంలో కరువు కాటకాలను తరిమికొట్టాలనే దీక్ష పూనిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు ఇతర నాయకత్వం అంతా అండగా నిలుస్తుండడం సానుకూల అంశంగా కనిపిస్తుంది. రానున్న కాలంలో నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించడం, ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలు నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడం, ప్రజలకు, కార్యకర్తలకు అండగా ఉంటూ సేవ చేయడమే లక్ష్యంగా పని చేస్తానని ఆయన పలు సభల్లో ప్రకటిస్తున్నారు. ఆలేరు నియోజకవర్గంలో సరికొత్త చరిత్ర సృష్టించే దిశగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్‌గా బీర్ల ఐలయ్య ప్రయాణం కొనసాగాలని ఆయన అభిమానులు, కార్యకర్తలు ఆకాంక్షిస్తున్నారు. ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిందుకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చూపుతున్న చొరవ, పట్టుదలను చూసి మంత్రులు సైతం అభినందిస్తున్నారు.

అపర భగీరథుడు ఐలయ్య
బూడిది భాస్కర్ యాదగిరిపల్లి



ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నియోజకవర్గం ప్రజలందరికీ అపర భగీరథుడిగ కనిపిస్తున్నాడు గతంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఉన్న చెరువులను నింపేందుకు నిత్యం కృషి చేస్తున్న ప్రతి ఊరు చెరువు కాలువలు మరమ్మత్తు చేస్తూ నీళ్ళు వస్తున్నాయా లేదా అని పరిశీలన చేస్తూ ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కృషి ని ఆలేరు ప్రజలు ఏప్పటికి మరువరు.

సొంత నిధులతో రైతుల కష్టం తీరుస్తున్న గొప్ప వ్యక్తి ఐలన్న : కాల్నె భాస్కర్



ఆలేరు నియోజకవర్గానికి సాగునీరు అందించి రైతుల కష్టాలు తీర్చేందుకు తన సొంత డబ్బులను ఖర్చు చేస్తున్న గొప్ప వ్యక్తి బీర్ల ఐలయ్య గత పాలకులు ఆలేరు తల పైన నీళ్ళు ఉన్న కనీసం ఒక్క చెరువు నింపిన పాపాన పోలేదు. నియోజకవర్గంలో కాలువలు నిర్మించిన వాటిలో డీపీలు నిర్మించకపోవడంతో ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర నష్టం జరిగింది ప్రస్తుత ఎమ్మెల్యే సుమారు 70 లక్షల సొంత నిధులతో డిపిలు నిర్మించడంతో ఆలేరు ప్రజల సాగునీటి కష్టం పూర్తిగా తీరింది

ఎమ్మెల్యే కృషి మరువలేనిది
బబ్బూరీ శ్రీధర్ ,సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు



ఆలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో చెరువుల్లోకి గోదావరి జలాలు రప్పించేందుకు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేస్తున్న కృషి మరువలేనిది ప్రస్తుతం వర్షాలు లేని సమయంలో రైతుల ఇబ్బందులు పడకుండా మంత్రులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడం అభినందనీయం గంధమల్ల ప్రాజెక్ ను కూడా త్వరతగతిన పనులు ప్రారంభించి పూర్తి చేసి రైతులకు న్యాయం చేయాలి.







లగచర్ల ఘటనతో రజాకార్లను తలపిస్తున్న ప్రభుత్వ పాలన

- మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

నవతెలంగాణ-ఆలేరుటౌన్



సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పాలన రజాకార్లను తలపిస్తుందని ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో ఆరోపించారు.గతంలో రజాకార్ల పాలన గురించి విన్నామని, వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో రజాకార్లను తలపిస్తూ జరిగిన అరాచకం మన కండ్ల ముందు తెలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండడానికి లగచర్ల రైతులు, రాష్ట్రవ్యాప్తంగా రైతులు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగాడుతూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. లగచర్ల గ్రామంలో అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో మొబైల్ కమ్యూనికేషన్ తొలగించి , విద్యుత్తు తీసేసి, పోలీసుల వెంట కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు వెళ్లి మహిళలపై లైంగికదాడులకు పాల్పడడం దురదృష్టకరమన్నారు.ఇలాంటి సంఘటనలు తెలంగాణ రాష్ట్రంలో జరగడం బాధాకరమని చెప్పారు. లగచర్ల గ్రామంలో మరో చాకలి ఐలమ్మ, మరో కొమరం భీమ్ పుట్టుకొస్తారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంతు చూస్తారని హెచ్చరించారు. ప్రభుత్వ దృశ్చర్యతో గ్రామంలో అనేకమంది బిడ్డలు అల్లాడిపోతున్నారని , ప్రభుత్వం భూ సేకరణ చేయాలనుకుంటే ప్రజలను ఒప్పించి ,మెప్పించాలని హితవు పలికారు.

పీఏసీఎస్ పాలకవర్గం రద్దును కొట్టివేసిన హైకోర్టు

- తిరిగి బాధ్యతలు చేపట్టిన పాలకవర్గం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తేదీ 18-11-2024 సోమవారం రోజున ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చందుపట్ల సంఘంలో ప్రస్తుతము రాష్ట్ర సహకార సంఘాల డైరెక్టర్,సహకార సంఘాల రిజిస్ట్రార్ ఉదయ్‌కుమార్, హైదరాబాద్ జారీ చేసిన ఆర్ సి నెంబర్ 3433/2020- పిఏసిఎస్ -వీఏ, తేదీ 28 అక్టోబర్ 2024 ప్రకారం సంఘం పరిపాలన వ్యవహారాల నిర్వహణ బాధ్యతలు సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ అయిన కంచర్ల వెంకట్‌రెడ్డికి అప్పగించిన ఆదేశాలను తెలంగాణ హైకోర్టు రద్దు చేస్తూ డబ్ల్యూపి నెంబర్ మెయిన్ కేసు నెంబర్ డబ్ల్యూపీ నెంబర్ 31970 ఆఫ్ 2024 , నవంబర్ 14, 2024 ప్రకారం హైకోర్ట్ ఉత్తర్వులు జారీ చేసిందని ఆ సంఘం అధ్యక్షులు మందడి లక్ష్మీనర్సింహారెడ్డి తెలిపారు. సంఘం అధ్యక్షులుగా మందడి.లక్ష్మీనరసింహారెడ్డిని హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం నేడు అధ్యక్ష పదవి బాధ్యతలు, సంఘం కార్యవర్గ సభ్యులు, డైరెక్టర్లు పదవి బాధ్యతలు స్వీకరించినట్టు తెలిపారు.ఈ సమావేశంలో సంఘం కార్యవర్గ సభ్యులు డైరెక్టర్లు బల్గూరి మధుసూదన్ రెడ్డి , సుబ్బురు మహేందర్, పల్లెర్ల స్వామి, అంగడి బాలమ్మ, గంధమల్ల వెంకటేశ్వర్లు, తోటకూరి శంకరయ్య, చింతల వెంకట్‌రెడ్డి, నల్ల లక్ష్మీ , భూర్గు సౌజన్య, పెద్దింటి మల్లారెడ్డి, భువనగిరి సావిత్రమ్మ, సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ప్రజా ఉద్యమాలను బలపర్చండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు మంగ నర్సింహులు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



నిరంతర ప్రజా పోరాటాల సారథి, సీపీఐ(ఎం) ప్రజాఉద్యమాలను బలపరచాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగ నర్సింహులు అన్నారు.సోమవారం నిర్వహించిన యాదగిరిగుట్ట మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేకమంది ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, విద్యార్థులు, యువజనులు, మహిళలు అనేకమంది ప్రభుత్వ వ్యతిరేక విధానాల వల్ల ప్రభుత్వ పథకాలు అమలుగాక ఇబ్బందులు పడుతున్నారన్నారు.సీపీఐ(ఎం) ఆనాటి నుండి నేటి వరకు నిరంతరం ప్రజాఉద్యమాలు నిర్వహిస్తూ ప్రజాపోరాటాలను బలపరుస్తుందన్నారు.రాష్ట్రంలో జిల్లాలో అనేక ప్రజాపోరాటాలను నిర్వహిస్తూ ప్రజల ఆదరణ పొందిన పార్టీగా ఉందన్నారు.ఈ నేపథ్యంలో నవంబర్ 15 నుండి డిసెంబర్ 5 వరకు జరిగే ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి, మండల కమిటీ సభ్యులు బీమగాని రాములు, కాలేస్వామి, సుబ్బూరుసత్యనారాయణ, జోగుశ్రీనివాస్, నెలపట్లశంకర్, బండ్రెడ్డి ఈశ్వర్‌రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- ఆర్డీఓ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్డీవో కృష్ణారెడ్డి అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో సోమవారం షరాజీపేట గ్రామంలోని శ్రీనిధి కాటన్‌మిల్‌లో పత్తి కొనుగోళ్లను ఏసీపీ రమేశ్‌కుమార్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ పత్తిని ప్రభుత్వ కొనుగోలుకేంద్రంలో అమ్మకం జరిపి మద్దతు ధర పొందాలని సూచించారు.పత్తి తేమ శాతం పరిశీలించారు. రైతులు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన పత్తికి నిబంధనల ప్రకారం తేమ శాతం చూడాలన్నారు. రైతులు నాణ్యమైన పత్తిని కొనుగోలుకేంద్రానికి తీసుకురావాలని సూచించారు.కొనుగోలు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, రికార్డులలో రైతుల వివరాలు తప్పులు లేకుండా నమోదు చేయాలని ఆదేశించారు.అనంతరం ఆలేరు తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు.రికార్డులను పరిశీలించారు. పెండింగ్ భూసమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఎగిడి యాదగిరి, ఆలేరు తహసీల్దార్ అంజిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వాలను ఆదరించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారం మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి బడుగు లక్ష్మయ్య నేత ప్రారంభించారు.అనంతరం మాజీ సీఎం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో టీడీపీని తెలంగాణలో బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు.గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో దండుమల్కాపురం గ్రామంలో ఘాట్ కంచెభూములను పేద ప్రజలకు పంచిన ఘనత ఆపార్టీకి దక్కిందన్నారు.ఆ పార్టీ సభ్యత్వాలను స్వీకరించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధానకార్యదర్శి వర్కాలవెంకటేష్‌గౌడ్,ఉపాధ్యక్షులు నల్లపర్వతాలుయాదవ్, చౌటుప్పల్‌టౌన్ పట్టణ అధ్యక్షులు సుంకరిజంగయ్యగౌడ్, మారగోనిఅశోక్‌గౌడ్,నాయకులు నగేష్,ముత్యాలు,నరసింహ,జహంగీర్, అయోధ్యబుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడి వెన్నెలకు సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ పదవి ఇవ్వడమే గద్దర్‌కు నిజమైన నివాళి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మెన్‌గా ప్రజా యుద్ధనౌక గద్దర్ కూతురు గుమ్మడివెన్నెల ఎంపికతో గద్దర్‌కు నిజమైన నివాళులర్పించినట్లైందని కాంగ్రెస్ మండల నాయకులు, గడ్డం సిద్దులు తెలిపారు.వెన్నెల ఎంపికతో పరితపించి పనిచేసిన గద్దర్ ఆత్మ శాంతిస్తుందని తెలియజేశారు.ఈ సందర్భంగా వెన్నెలకు సాంస్కృతిక సారధిగా శాఖ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. మర్యాద పూర్వకంగా కలుసుకొని ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

బీసీ జేఏసీ కన్వీనర్ నాగేశ్వర్‌రావుయాదవ్‌కు సన్మానం



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ బీసీ జేఏసీ కన్వీనర్‌గా నియమితులైన గుండెబోయిన నాగేశ్వర్‌రావు యాదవ్‌ను సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ సోమవారం పట్టణంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కులాల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో బీసీలకు టికెట్ల కేటాయింపుల్లో అన్యాయం చేస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, భూపతి నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-చిట్యాల

నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో జరిగే టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా 6వ మహాసభలకు సంబంధిం చిన గోడ పత్రికను చిట్యాల మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం ఆవిష్కరించడం జరిగింది. అనంతరం మండల విద్యాధికారి పానుగోతు సైదా నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గోగీకార్ మాధవి , రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కుకుడాల గోవర్ధన్ ఆహ్వాన పత్రిక ఆవిష్కరించారు. అలాగే మండలంలోని సమస్త ఉపాధ్యాయులకు ఇదే ఆహ్వానం పలుకుతూ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్సీలు హాజరవుతున్నందున కార్యకర్తలు అందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బడుగు అరుణ, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొప్పని యాదయ్య, ఏషమల్ల నాగయ్య, మండల బాధ్యులు దాసరి శ్రీరాములు, రంగా రామలింగయ్య, సత్యపాల్, సతీష్, చంద్రశేఖర్, జానకి సాధిక్ పాల్గొన్నారు.

ఐకేపీ కొనుగోలు కేంద్రాల ద్వారా 19, 641క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు

- చౌకధరల దుకాణాలకోసం 25వరకు దరఖాస్తుకు గడువు
- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు సుమారు 19, 641క్వింటాళ్ల ధాన్యం రైతుల నుండి కొనుగోలు చేసినట్టు స్థానిక సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ తెలిపారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇందులో 18,798 క్వింటాళ్ల దొడ్డు ధాన్యం, 846 క్వింటాళ్ల సన్నరకం ధాన్యం ఉందని ఆయన అన్నారు.ప్రజా పంపిణీ వ్యవస్థ కింద సుమారు 30 చౌక ధరల దుకాణాలకు డీలర్ల నియామకానికి ఆయా కేటగిరీల నుండి 25 సాయంత్రం 5 లోపు సంబంధిత మండల తహసిల్దార్లకు దరఖాస్తు చేసుకోవాలని సబ్ కలెక్టర్ అమిత్ అన్నారు. ఈ నెల 18 వరకు దరఖాస్తు ఉండేనని పొడిగించామని, దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు రూ.250 రూపాయలు డిడి రెవిన్యూ డివిజన్ మిర్యాలగూడ పేరున డిడి తీసి డిడి ప్రతిని, నివాస, కుల, విద్యార్హత ధృవీకరణ పత్రాలు జతపర్చి ఏ కేటగిరీ కింద దరఖాస్తు చేస్తున్నారో పేర్కోనాలని ఆయన తెలిపారు. మిర్యాలగూడ మండలంలోని ఎస్టీ కీ కేటాయించిన కిష్టాపురం, సీత్యాతండా, జంకుతండలు , ఓసిలకు రాయినిపాలెం, మిర్యాలగూడ పట్టణం బాపూజీనగర్ ఓసి, శాంతీనగర్ బీసీ, బంగారుగడ్డ ఓసి మహిళ, మాడ్గులపల్లి మండలం చెరువుపల్లి-2 ఓసి మహిళా, గజలపురం బీసీ, కన్నేకల్ ఓసీ, అడవిదేవులపల్లి మండలం మోల్కచర్ల బీసీ, నిడమానూరు మండలం బంకాపూర్ ఓసీ, ఎంజి క్యాంపు ఓసి మహిళా, మార్తివరిగూడెం బిసి మహిళా, అనుముల మండలం పాలెం ఓసి, చింతగూడెం 3ఎస్సీ, పెద్దవూర మండలం పిన్నవూర ఎస్సీ, తిరుమలగిరి సాగర్ మండలం తిరుమలగిరి- 2 ఓసీ, ఆల్వాల బీసీ మహిళ, జమ్మన్నపేట ఎస్టీ, త్రిపురారం మండలం సత్యనారాయణపురం బిసి, గంటారావు క్యాంపు ఓసి, బడాయిగడ్డ ఎస్టీ, వస్రంతండా ఎస్టీ, త్రిపురారం - 2 బిసి, కంపాసాగర్ ఓసీ,, వేములపల్లి మండలం రావులపెంట ఓసీ, తిమ్మారెడ్డిగూడెం ఎస్సీ, దామర చర్ల మండలం కొండ్రపోల్ ఓసీ, పర్తు నాయక్ తండా ఎస్టీలకు రిజర్వ్ చేసినట్టు తెలిపారు. వ్రాత పరీక్ష మిర్యాలగూడ పట్టణంలో నిర్వహిస్తారని 80 మార్కులు, మౌఖిక పరీక్షకు 20 మార్కులుంటాయని తెలిపారు. కనీసం 32 మార్కులు సాధించిన వారిని 1: 5నిష్పత్తిలో నియమిస్తామని తెలిపారు.

ట్రామా సెంటర్‌ను వెలిమినేడు గ్రామంలో ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-చిట్యాల



ట్రామా కేర్ సెంటర్‌ను వెలిమినేడు గ్రామంలో ఏర్పాటు చేయాలని కోరుతూ సీపీఐ(ఎం) నాయకులు దేశబోయిన నర్సింహ సోమవారం జెడ్పి సీఈవోకు వినతి పత్రం అందజేశారు. మండలంలోని పెద్దకాపర్తి గుండ్రంపల్లి గ్రామాలలో కాకుండా వెలిమినేడు గ్రామంలో జాతీయ రహదారి వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండటంతో ప్రయాణికులకు అందుబాటులో ఉన్నందువల్ల ట్రామా సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | నవంబర్ 19, 2024 | www.navatelangana.com

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన బచుపల్లి రవీందర్‌రావు అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట పిఎసిఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, డైరెక్టర్ గొడ్డేటి సైదులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నకరికంటి ఏసు పాదం తదితరులు ఉన్నారు.



మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-దేవరకొండటౌన్



యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శి కలమూరి పరశురాం అన్నారు. సోమవారం పట్టణంలోని బాలికల పాఠశాలలో విద్యార్థులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ మొట్టమొదటి మహాసభ డిసెంబర్ నెల14,15 వ తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ కేంద్రంలో జరుగుతుందన్నారు. యుఎస్ఎఫ్ఐ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం హక్కుల సాధన కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో విద్యార్థుల పైన, మహిళ పైన అనేక చోట్ల అత్యాచారాలు, హత్యలు, దాడులు జరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ మహాసభలకు విద్యార్థి సంఘం నాయకులు, విద్యార్థులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

వికలాంగుల పెన్షన్ రూ.6వేలకు పెంచాలి

- **పెన్షన్ పెంపు కోసం నవంబర్ 20నుండి డిసెంబర్ 9వరకు రాష్ట్ర వ్యాప్త ఉద్యమం**
- **డిసెంబర్ 9న ఛలో హైదరాబాద్**

నవతెలంగాణ-భువనగిరి



వికలాంగుల పెన్షన్ రూ.6000లకు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న ఆసరా పెన్షన్స్ మంజూరు చేయాలని నవంబర్ 20నుండి డిసెంబర్ 9వరకు రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా ఉద్యమం చేస్తామని,డిసెంబర్ 9న ఛలో హైదరాబాద్ నిర్వహిస్తుమని ఎన్పీఆర్డీ రాష్ట్ర అధ్యక్షులు కురునెల్లి వెంకట్ తెలిపారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు సురుభంగ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా కురునెల్లి వెంకట్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ రూ.6000లకు పెంచుతామని, వృద్ధులు, వితంతువుల పెన్షన్ 4000 లకు పెంచుతామని హామీ నిచ్చినరన్నారు. అధికారంలోకి వచ్చి 11నెలలు దాటినా ఎందుకు అమలు చేయడం లేదన్నారు.పెన్షన్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.పెన్షన్ పెంపు కోసం 44 లక్షల మంది ఆసరా లబ్దిదారులు, కొత్త పెన్షన్స్ మంజూరు కోసం 24.85 లక్షల మంది ఎదురుచూస్తున్నారని తెలిపారు.వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగిస్తూ గత ప్రభుత్వం జీవో 34 ఇచ్చిందని, దాన్ని ఎందుకు అమలు చేయడం లేదన్నారు.వికలాంగుల సంక్షేమ శాఖను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. 33 జిల్లాలో వికలాంగుల శాఖలో ఉద్యోగులను నియమించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ నియామకాల్లో శరీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గించాలని డిమాండ్ చేశారు. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు రూ.25,000 ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వనంఉపేందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామి, కోశాధికారి కొత్త లలిత, ఉపాధ్యక్షులు పిట్ట శ్యాంసుందర్, మెరుగుబాబు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్స్ 42 శాతం ఏబీసీడీ కేటగిరి వారీగా అమలు చేయాలి

- **చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ నల్లగొండ జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్**

నవతెలంగాణ-క్లాక్‌టవర్

బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేస్తూ ఏబీసీడీకటగిరి వారిగా కేటాయించాలని తెలంగాణ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ నల్లగొండ జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్ కోరారు. సోమవారం నల్గొండ కలెక్టరేట్‌కు హాజరైన బీసీ కమిషన్ చైర్మెన్, సభ్యులకు నల్లగొండ జిల్లా చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ నుండి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ బీసీలలో వివిధ తరగతుల్లో ఉన్నటువంటి సంచార జాతులు ఎంబీసీ కులాలలో సాంఘిక, ఆర్థిక, వెనుకబాటుతనం విపరీతంగా ఉందని వీరిపై దాడులు, దౌర్జన్యాలు, కుల వివక్ష, మహిళలపై అత్యాచారాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి కోసం ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని, రాష్ట్రంలో ఉన్న 11 బిసి, ఎంబీసీ కార్పొరేషన్లు, ఫెడరేషన్లకు పాలకవర్గాల నియమించి విధివిధానాలను రూపొందించి తగిన బడ్జెట్ కేటాయించాలని కోరారు. ఉద్యోగాలలో ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచి విద్యా ఉద్యోగాల లాగానే ఏబిసిడి వర్గీకరణ చేపట్టి అందరికీ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పామనగుండ్ల అచ్చాలు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండ వెంకన్న, చొగోని సీతారాములు, రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు చెరుకు పెద్దులు, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు కర్నాటి మల్లేశం, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర నాయకులు కన్నెకంటి సత్యనారాయణ, క్షవర వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు కానుగుల అంజయ్య ,వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వరికుప్పల ముత్యాలు ,గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాగర్ల మల్లేష్ ,అవిశెట్టి శంకరయ్య ,సల్లోజు రామలింగ చారి, తదితరులు పాల్గొన్నారు.



విద్యుద్ఘాతంతో గేదె మృతి

నవతెలంగాణ-త్రిపురారం

వ్యవసాయ పొలం లో మేత కోసం వెళ్లి పాడి గేదె విద్యుద్ఘాతంతో మృతి చెందిన ఘటన సోమవారం జరిగింది. మండలంలోని నీలయ గూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని ఘంటా రావు క్యాంప్ లో మూడవత్ బాలు పాడి గేదెను మేత కోసం పొలంలో మేపుతున్న సమయంలో వ్యవసాయ మోటార్ కు విద్యుత్ తీగ తెగి గేదె పై పడడం తో గేదె అక్కడిక్కడే మృతి చెందింది. విషయం పశు వైద్యఅధికారికి. విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడం తో చనిపోయిన గేదెను పంచనామా నిర్వహించారు. పాలు అమ్ముకుని జీవనం గడుపుతామనుకుంటే గేదె చనిపోవడం తో బాదితుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గేదె విలువ సుమారు 80 వేల వరకు ఉంటుందని తెలిపారు.

మోత్కూర్ మెయిన్‌రోడ్డువెడల్పు నిర్మాణపనులు ప్రారంభం

నవతెలంగాణ-మోత్కూర్

టియుఎఫ్ఐడిసి నిధుల నుంచి మంజూరైన రూ.5 కోట్ల నిధులతో సోమవారం మోత్కూర్ మున్సిపల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి,బాబు జగ్జీవన్‌రామ్, చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి, కమిషనర్ బి.శ్రీకాంత్ ప్రారంభించారు.వారి వెంట చైర్మెన్ బొల్లేపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, తదితరులు ఉన్నారు.



సీపీఐ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయాలి

- **జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి**

నవతెలంగాణ-మునగాల

సీపీఐ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే,సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి పిలుపు నిచ్చారు.సోమవారం మండలకేంద్రంలో ఆపార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ వంద సంవత్సరాల ఉత్సవాల కరపత్రాన్ని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు.డిసెంబర్ 30 తేదీ నల్గొండ ఎన్జీ కాలేజీలో జరగనున్న పార్టీ శతవార్షికోత్సవ సభలో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నవాబును తరిమికొట్టి హైదరాబాద్ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేసిన ఘన చరిత్ర సీపీఐదేనని గుర్తు చేశారు.పార్టీ నాయకులు మేకల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు,బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు,మండల కార్య దర్శి చిల్లంచర్ల ప్రభాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు యల్లావుల రాములు, ఎస్.కె లతీఫ్, పోకల వెంకటేశ్వర్లు,గుండు వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు,దేవరంమల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌పీఆర్ పాఠశాల ప్రిన్సిపాల్‌కు సతీ వియోగం

నవతెలంగాణ-నకిరేకల్



పట్టణంలోని ఎస్‌పీఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ బి.కన్నయ్య గౌడ్ సతీమణి బి.నాగలక్ష్మి అనారోగ్యంతో సోమవారం హైదరాబాదులోని ప్రవేట్ ఆస్పత్రిలో మృతి చెందారు. మధ్యాహ్నం స్థానిక పాఠశాలలో ప్రజల సందర్శనార్థం మృతదేహాన్ని ఉంచారు. ఈ సందర్భంగా పలువురు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దహన సంస్కారాలు నిమిత్తం స్వస్థలం మిర్యాలగూడకు తీసుకెళ్లారు.

21న ఆందోల్ మైసమ్మ హుండీ లెక్కింపు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

దండు మల్కాపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ఆందోల్ మైసమ్మ హుండీ లెక్కింపు 21 గురువారం ఉదయం 10 గంటలకు దేవాలయ మండపంలో నిర్వహించబడుతుందని ఆలయ అధికారి ఎస్.మోహన్‌బాబు సోమవారం ప్రకటనలో తెలిపారు.ఇప్పటికే ఉత్తర్వులు జారీచేసిన దేవాలయ పర్యవేక్షణ అధికారులు సకాలంలో హాజరుకాగలరని కోరారు.

వరి ధాన్యం కొనుగోలులో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- **అసిస్టెంట్ రిజిస్ట్రార్ పద్మజ**

నవతెలంగాణ-కోదాడరూరల్

వరిధాన్యం కొనుగోలులో దాన్యిత ప్రమాణాలు పాటించాలి అని అసిస్టెంట్ రిజిస్ట్రార్ పద్మజ అన్నారు. సోమవారంపీఏసీఎస్ చైర్మెన్ కోదాడ ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి తో కలిసి తమ్మర, బాలాజీనగర్ ధాన్యం కొనుగోలుసెంటర్లను తనిఖీ చేసి మాట్లాడారు.ఏవో రజని మండలపరిధిలోని రెడ్లకుంట, దొరకుంట, నల్లబండగూడెం,బాలాజీనగర్ వరి కొనుగోలుకేంద్రాలను సందర్శించి రైతులకు తగిన సూచనలు చేశారు. తేమ శాతం 17తో పాటు, తాలు, చెత్త, రాళ్ళు, లేకుండా శుభ్రం చేసి మద్దతు ధర పొందాలని తెలిపారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంట కోతలు చేయాలని, కోతల అనంతరం వరికొయ్యలను తగులబెట్టొద్దన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణఅధికారులు మహేష్, నగేష్, సహకార సంఘం సీఈఓ కృష్ణ, వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.





కోటగిరి మురళీధర్ చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్

ప్రముఖ వ్యాపారివేత కోటగిరి మురళీధర్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. సోమవారం అచల గురు మందిర్ లో ఆయన దశదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

బీసీల సమరభేరి సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



దేశవ్యాప్తంగా బీసీ కుల గణన ఏర్పాటు చేయాలని, కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లలో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని, పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి బీసీలకు చట్టసభలలో 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న హైదరాబాదులో రవీంద్రభారతిలో బీసీల సమరశంఖ వారం పూరిస్తున్నట్టు బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను ఓటు బ్యాంకు గానే వాడుకుంటున్నాయి తప్ప బీసీలకు సముచిత గౌరవం హోదా కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. అలాగే తెలంగాణలో త్వరలో జరిగే పంచాయతీ రాజ్ ఎన్నికలలో బీసీలకు 50 శాతం అవకాశాలు కల్పించాలని, కేంద్ర విద్యా ఉద్యోగ రిజర్వేషన్లను 27 శాతం నుండి 56 శాతాకి పెంచాలన్నారు. బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ పూర్తిస్థాయిలో విడుదల చేయాలని అలాగే రాష్ట్రవ్యాప్తంగా బీసీ గురుకులాలు ప్రతి నియోజకవర్గంలో కొత్తగా ఐదు ఏర్పాటు చేయాలని, హాస్టల్ విద్యార్థుల మేస్ చార్జీలను పెరిగిన ధరలకు అనుకూలంగా పెంచాలని అనే డిమాండ్లపై బీసీల సమరభేరి శంఖవరం ఉంటుందన్నారు. బీసీ నాయకులందరూ బీసీల సమరశంఖాహారానికి హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి గంగాధర్, చిలకల మురళి యాదవ్, మహేశ్వరం నరేష్, సిద్ధం రాజు, బోయిన ఉపేందర్, హరి పాల్గొన్నారు.



నియోజకవర్గంలో ఆత్మబంధు కార్యక్రమం

- **ప్రజాసేవే నా లక్ష్యమంటున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్**

నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జున సాగర్ నియోజకవర్గంలో ఆత్మబంధు కార్యక్రమం ద్వారా అన్నదానం, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తూ అన్ని విధాలుగు ఆదుకుంటు, భరోసా కల్పించడమే ధ్యేయంగా బుసిరెడ్డి పౌండషన్ చైర్మెన్ పాండురంగారెడ్డి సేవలందిస్తున్నారు. నియోజకవర్గంలో పలు మండలాల పరిధిలో గల వివిధ గ్రామాల్లో నివసించే బైరు మారయ్య ముదిరాజ్, అనుముల మండలం పేరూరు, మెటమర్రి లక్ష్మయ్య, హజారిగూడెం, సవాటు లింగమ్మ, మాడుగులపల్లి మండలం, నారాయణపురం గ్రామాలకు చెందిన వారు స్వర్గస్తులు అయ్యినారని తెలుసుకొని వారి కుటుంబాలకి అండగా బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మబంధు కార్యక్రమంలో భాగంగా ఒక్కోక్క కుటుంబానికి 100 భోజనాలు చొప్పున పంపించారు. ఆర్థికంగా ఇబ్బందిగావున్న నిరుపేద కుటుంబాలకి మన ఆత్మబంధు ఎల్లప్పుడు అండగా ఉంటుందని బుసిరెడ్డి పాండురంగారెడ్డి పిలుపునిచ్చారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356కు సంప్రదిం చవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బుచ్చయ్య వర్ధంతి

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలంలోని మర్యాల గ్రామ మాజీ సర్పంచ్ దేశెట్టి బుచ్చయ్య ఏడవ వర్ధంతి వారి కుమారుడు భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం విగ్రహానికి పార్టీల కతీతంగా పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్ర మంలో గ్రామ శాఖ అధ్యక్షులు రాజిరెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మెన్ మోకు మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ ముద్దం శ్రీకాంత్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రవణ్‌రెడ్డి, ఈదులకంటి దయాకర్‌రెడ్డి,సంగి గణేష్, చీర శ్రీశైలం,లక్ష్మి నారాయణ, చెన్నాలు, మన్నె శ్రీధర్, సంగివెంకటయ్య, చందుయాదవ్, చక్రి, ఎల్లేష్, ఉపేందర్, వినోద్, గోపికృష్ణ, పోచయ్య, శ్రీహరి, జమీల్, అలిమ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



చట్టసభలలో, స్థానికసంస్థలలో రిజర్వేషన్ కల్పించాలి

నవతెలంగాణ-భువనగిరి



బీసీలకు జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. సోమవారం వెనుకబడిన తరగతుల స్థితిగతులు పరిశోధించడానికి నిర్వహించిన బహిరంగ విచారణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.బీసీ కులాలను జనాభా ప్రతిపాదకంగా రిజర్వేషన్లు ఉండాలన్నారు. బహుజనులు కులాల వారీగా జనాభా ప్రతిపాదికన చట్టసభలలో స్థానికసంస్థలలో రిజర్వేషన్లు కల్పించాలని 1978లో ఎస్టీ కులజాబితాలో ఉన్న వంజరి కులస్తులను మళ్లీ ఎస్టీ కుల జాబితాలోకి మార్చాలని కోరారన్నారు.బీసీడీలోని వంజరి కులాన్ని ఎంబీసీలో గుర్తించాలని కోరారు. పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కోరినట్లుగా దేశవ్యాప్తంగా కులగణనను చేపట్టాలని చట్ట సభలలో బహుజనులకు జనాభా ప్రతిపాదకంగా రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ప్రభుత్వం చేపట్టిన కులగణనను బహుజనులంతా విజయవంతం చేయాలని కోరామన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్‌పట్టణ అధ్యక్షులు పడిగెలప్రదీప్,చౌటుప్పల్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-మర్రిగూడ

రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగారి ప్రీతంను సోమవారం హైదరాబాదులోని ఎస్సీ కార్పొరేషన్ ఆఫీస్ లో మండలానికి చెందిన పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్,మండల పాస్టర్ అండ్ క్రిస్టియన్ ఫెలోషిప్ అధ్యక్షులు గ్యార ప్రకాష్,ఫెలోషిప్ ప్రధాన కార్యదర్శి గురుపాటి అననీయ పాల్ రాజ్,కమిటీ మెంబర్స్ ఈద ఆర్నాల్డ్ పాల్గొన్నారు.

దాతల సహాయం అభినందనీయం

- **అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మెన్ బాలకృష్ణ**

నవతెలంగాణ-నిడమనూరు

నిరుపేదకు వైద్య ఖర్చుల నిమిత్తం దాతలు సాయం చేయడం అభినందనీయమని అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మెన్ పేలపూడి బాలకృష్ణ అన్నారు. సోమవారం మండలం లోని బంకాపురం గ్రామంలో 67 మంది దాతల నుంచి సేకరించిన రూ 62 వేల మూడు వందల రూపాయలను కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బూడిద శ్రీను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా గ్రామాల్లో అమ్మానాన్న ఫౌండేషన్ ద్వారా అందర్నీ చైతన్య పరుస్తూ పేదవారికి వైద్య ఖర్చుల నిమిత్తం సహాయ పడుతున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రతిరోజు ఉచిత ట్యూషన్ అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు ఉన్నం చిన్న వెంకటేశ్వర్లు, బండారు రామయ్య, సైదయ్య, రాయపాటి శీను,మధు, కుమార్, బొంగరాల శ్రీనివాస్, చిన్న సత్యనారాయణ, మధు, శీను, బుర్రయ్య, ఎంకన్న, బండి శీను, కృష్ణ, వెంకటేశ్వర్లు, గోపాలరావు, లింగయ్య, రాజు, శేఖర్, బూడిద రవి, కృష్ణ పాల్గొన్నారు.





శాంతినికేత్ విద్యార్థికి కాంస్య పతకం

నవతెలంగాణ-దామరచర్ల


తెలంగాణ రాష్ట్ర స్థాయి 38వ సబ్ జూనియర్ తైక్వాండో ఛాంపియన్షిప్ - 2024 పోటీలలో దామరచర్ల లోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థి గోలి దేవేంద్రనాథ్ కాంస్య పతకం గెలుపొందారు. గెలుపొందాడు. మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం తనను కలిసిన దేవేంద్రనాద్ ను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండానే

- **ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వెంకటచంద్ర, శాఖ కార్యదర్శి మాదూరి నరసింహాచారి**

నవతెలంగాణ-హుజూర్‌నగర్ రూరల్

సూర్యాపేటలో జరిగే సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వెంకటచంద్ర, సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి నరసింహాచారి అన్నారు. ఏడవ వార్డులో వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం పోరాటాలలో నిలిచే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమే అని రానున్న రోజుల్లో ప్రస్తుత ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు నెరవేర్చేంత వరకు ప్రజా పక్షాన నిలబడతామని అన్నారు. అలాగే నవంబర్ 29,30 డిసెంబర్ 1న సూర్యాపేట పట్టణంలో 3వ జిల్లా మహాసభలు జరగబోతున్నాయని మహాసభల సందర్భంగా 29న జరిగే భారీ ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయుట కొరకు ప్రజలు పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యురాలు లక్ష్మీనరసమ్మ, సీనియర్ నాయకులు తంగెళ్ల గోపరాజు, పారుపల్లి శ్రీనివాస్, సైదమ్మ ఆవుల సాయికుమార్, భాగ్యలక్ష్మీ, రాములమ్మ, నాగమ్మ పాల్గొన్నారు.



వైభవంగా మహా పడిపూజ పంబాఆరట్టు మహోత్సవం

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలకేంద్రమైన గరిడేపల్లిలో శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవస్థానంలో దివిటోస్ పవన్ కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో సోమవారం తొమ్మిదవ మహా పడిపూజ పంబాఆరట్టు మహోత్సవాలు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కస్తూర్బాస్కూల్‌కు ఎదురుగా ఉన్న సరస్వతినదిలో ఉత్సవ విగ్రహానికి పంచామృతాభిషేకాలతో పంబాఆరట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురుస్వామిలు ఎడవెల్లి వెంకట్‌రెడ్డి, వీరమల్ల రమేష్ గ్రామ పురోహితులు కొంపెల్లి కృష్ణశాస్త్రి, సుదర్శన వరదరాజన్ పాల్గొన్నారు.

'ఫోన్ చేయండి.. అనుమానాలు నివృత్తి చేసుకోండి'

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ కులగణన సర్వేపై ఎటువంటి అనుమానాలు ఉన్నా,సందేహాలు ఉన్నా 7289087272కు మిస్డ్ కాల్ చేసి సర్వేపై తమకున్న అనుమానాలను అభివృద్ధి చేసుకోవచ్చని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్ తెలిపారు.మిస్డ్ కాల్ నెంబర్ పోస్టర్‌ను టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఆవిష్కరించినట్లు ఆయన తెలిపారు.ప్రతిపక్ష పార్టీలు ప్రజల్లో లేనిపోని అనుమానాలను రేకెత్తిస్తున్నాయని, సర్వే వల్ల సంక్షేమపథకాలు పోతాయని ప్రచారం చేయడంలో వాస్తవం లేదన్నారు. ఎవరికి ఎటువంటి నష్టం జరగదన్నారు.

జాతీయస్థాయి పోటీలకు సాగర్ బీసీ గురుకుల విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-నాగార్జునసాగర్

మహాత్మ జ్యోతిబాపూలే నాగార్జునసాగర్ బీసీ గురుకుల కళాశాల విద్యార్థి విద్యార్థి అనిల్ జాతీయస్థాయి కోకో క్రీడా పోటీలకు ఎంపికైనట్లుగా ప్రిన్సిపల్ రాజశేఖర్ తెలిపారు . ప్రిన్సిపాల్ రాజశేఖర్ తెలిపిన వివరాలు ప్రకారం సాగర్ గురుకుల జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ చదువుతున్న అనిల్ ఈనెల 15 నుండి 17 వరకు వికారాబాద్ జిల్లా తాండూర్ వద్ద నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని జాతీయ స్థాయి కోకోపోటీలకు ఎంపికైనట్టు తెలిపారు. ఎంపికైన అనిల్ డిసెంబర్ మొదటి వారంలో మహారాష్ట్రలో నిర్వహించు జాతీయ పోటీలలో పాల్గొంటారని తెలిపారు .జాతీయ స్థాయిలో స్థానం దక్కించుకున్న అనిల్ ని కళాశాల అధ్యాపకులు ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది అభినందించారు.

ఎంజీయూ ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో రేపు ప్లేస్మెంట్ అండ్ కెరియర్ ఎక్స్‌పో 2024

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ప్లేస్మెంట్ డ్రైవ్ ను నవంబర్ 20 వ ఉదయం 9:30 గంటలకు, సెమినార్ హాల్, ఆర్ట్స్ బ్లాక్ నందు నిర్మాన్, హైదరాబాద్ వారి సహకారంతో నిర్వహి ంచనున్నట్లు డైరెక్టర్ వై ప్రశాంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రూపులకు సంబంధించిన ,10 వ, ఇంటర్, ఏదైనా యు జి, ఏదైనా పి జీ, బీటెక్, ఎం టెక్ పాస్ ఆయిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన వచ్చు అని పేర్కొన్నారు.. ఈ డ్రైవ్ లో ఐటి నానేటి ఫార్మా బ్యాంకింగ్ వంటి వివిధ రంగాలలో ఉద్యోగా అవకాశాలు కల్పిస్తారు అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటి , నాన్ ఐటి సంస్థలు, బ్యాంకింగ్, ఫార్మసీ కంపెనీ లు పాల్గొంటాయ నీ. ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని పూర్తి వివరాలకు డైరెక్టర్ డా వై ప్రశాంతిని 9010203857ను సంప్రదించాలన్నారు..


రూ. 50 వేల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నార్కట్‌పల్లి మండలం చిన్నతుమ్మలగూడెం గ్రామానికి చెందిన వస్కుల నర్సింహ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుడంగ కార్యకర్తల ద్వారా ఇట్టి విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వసుకుల నరసింహకు వైద్య ఖర్చుల నిమిత్తం అందజేసిన 50 వేల రూపాయల ఆర్థిక సహాయన్ని సోమవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్న తుమ్మలగూడెం గ్రామ మాజీ సర్పంచ్ దాసరి రాజు, మాజీ సర్పంచులు కొండయ్య స్వామి యాదయ్య మాజీ ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి కాంగ్రెస్ నాయకులు శ్యాంసుందర్ రెడ్డి నల్ల నర్సిరెడ్డి శ్రీశైలం ఐలయ్య లింగయ్య మహేష్ నరసింహ కాశయ్య శ్రీహరి మహేష్ తదితరులు ఉన్నారు.

బాల్య స్నేహితుని కుటుంబానికి భరోసాగా నిలిచిన స్నేహబృందం

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన తెలుసూరి శ్రీను 2003-04 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన తెలుసూరి శ్రీను అకాల మరణం వల్ల వారి కుటుంబానికి సోమవారం చిన్న కూతురి పేరు మీద బ్యాంక్‌లో రూ.1,13,000 ఫిక్స్ డిపాజిట్ బాండ్ పేపర్‌ను శ్రీను కుటుంబానికి భార్య, తల్లితండ్రులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిన్ననాటి నుంచి కలిసి చదివిన శ్రీను అకాల మరణం వల్ల కుటుంబానికి మిత్రులు కలిసి భరోసాగా అందరూ కలిసి బ్యాంకులో డిపాజిట్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 2003 బ్యాచ్ మిత్రులు కలిసి బాండ్ పేపర్ ఇవ్వడం జరిగింది. పలువురు స్నేహ బృందాన్ని అభినందించారు.

గ్రీవెన్స్ డేతో బాధితుల సమస్యల తక్షణ పరిష్కారానికి చర్యలు

- జిల్లా పోలీసు కార్యాలయంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 32 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు, పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

మాలలు ఐక్యంగా ఉండి పోరాటాలకు సిద్ధం కావాలి



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి డిసెంబర్ 1న హైదరాబాదులో పెరేడే గ్రౌండ్ లో నిర్వహించే మాలల సింహ గర్జన సభ కరపత్రాన్ని ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి కమిటీ సూర్యాపేట జిల్లా కో కన్వీనర్ గంట యాకూబ్, సోమవారం ఆవిష్కరించారు. వారు ఉద్దేశించి మాట్లాడుతూ.. మాలలు ఐక్యంగా ఉండి పోరాటానికి సిద్ధం ఉండాలని మాలల సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఎస్సీ ఐక్యత కోసం మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ చేపట్టిన పాదయాత్ర ఇవాల్టికి 20 రోజులు చేరిందని,రాష్ట్రంలో మాలలు తక్కువగా ఉన్నారని మాట్లాడడం సరైన విధానం కాదన్నారు రాష్ట్రంలో 30 లక్షల పైగా మాలలు ఉన్నారని తెలిపారు. మాలల ఐక్యత చాటెందుకు ఇప్పటివరకు నాగర్ కర్నూల్, వరంగల్, కరీంనగర్, గోదావరిఖని, ఇబ్రహీంపట్నం, నల్గొండ నిర్వహించిన ఆత్మగౌరవసభలు సక్సెస్ అయ్యాయని గుర్తు చేశారు. మాలల సమస్యల కోసం ఎక్కడ సభ జరిగిన పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. దళితుల్లో ఉపకులాలకు చెందినవారు ఎక్కువగా ఉన్నారని, వారందరికీ న్యాయం చేయాలన్నారు. ప్రైవేట్ జాబుల్లో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. మాలలు జాతి కోసం హక్కుల సాధనకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో అందరూ కలిసి ఉద్యమించాలని అన్నారు. నాగారం మండలం అధ్యక్షులు పెరమళ్ళ జాన్ వెస్లీ మాట్లాడుతూ దళితులు సామాజిక, ఆర్థిక, స్వేచ్ఛ, సమానత్వంతో ప్రతి ఒక్కరు జీవించాలని అనుక్షణం తప్పించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ అందుకే విద్య, ఉద్యోగ, ఉపాధి, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో 15శాతం రిజర్వేషన్ హక్కును కల్పిస్తూ భారత రాజ్యాంగంలో పొందపరిచారున్నారు. రిజర్వేషన్లు పూర్తిస్థాయిలో అమలు చేయడంలో 75 ఏళ్లు గా పాలకులు విఫలమౌతూనే ఉన్నారన్నారు. హైదరాబాదులో జరిగే సింహ గర్జన సభకు మన నియోజకవర్గం నుండి మాలలు వివిధ మండలాలు గ్రామాలు నుండి మాలలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండలం అధ్యక్షులు గంట సందీప్, ఉపాధ్యక్షులు, పెరమళ్ళ జానీ, నాగారం మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల శేఖర్ ,గుండెపురి గ్రామ శాఖ అధ్యక్షులు, బలిక నాగేష్, తొండ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లయ్య, మాల మహానాడు నాయకులు మద్దెల ప్రభుదా స్, గంట సాలమున్, గడ్డి దిలీప్, సుధాకర్, ప్రకాష్, విక్టర్, ఉయ్యాల బిక్షం, వేల్పుల వెంకన్న, చింటూ, పాల్గొన్నారు.

వైభవంగా సాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలో నూత నంగా నిర్మించిన వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు వైభవంగా జరు గుతున్నాయి. అందులో భాగంగా మూడవరోజు సోమవారం వాసవి మాత అమ్మవారి రథ సేవ కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశమును కలిసి ఈనెల 20న జరిగే అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి వేడుకలకు ఆహ్వానించి సన్మానించారు. ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు బ్రహ్మదేవర లక్ష్మయ్య సువర్ణ, బ్రహ్మదేవర పద్మా కృష్ణమూర్తి, వీర్లపాటి లక్ష్మణ్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గర్రే రామ్మూర్తి వెంకటలక్ష్మి, బ్రహ్మదేవర విశ్వనాథం అరుణ, బ్రహ్మదేవర లక్ష్మయ్య సువర్ణ, బ్రహ్మదేవర పద్మ కృష్ణమూర్తి, గర్రే వెంకన్న, శ్రీనివాస్, వీర్లపాటి రాంబాబు, బ్రహ్మదేవర నరసింహారావు, వీర్లపాటి కృష్ణ, గర్రె మురళీమోహన్, బ్రహ్మదేవర రమేష్, రామకృష్ణ, పోతుగంటి రామ్మూర్తి,సోమా అశోక్, వీర్లపాటి జానయ్య పాల్గొన్నారు.

ఇటిక్యాల పురుషోత్తంను కలిసిన అలువాల రవి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



తెలంగాణా ఉన్నతవిద్యా మండలి వైస్ చైర్మెన్ అచార్య ఇటిక్యాల పురుషోత్తంను ఎంజీయూ రిజిస్ట్రార్ అచార్య అలువాల రవి సోమవారం తన కార్యాలయంలో మర్యా దపుర్వకంగా కలిశారు.



సాగర్‌లో కార్తీక వనభోజనాలు

నవతెలంగాణ-నాగర్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని డౌన్ పార్క్ ముత్యాలమ్మ కాళికాదేవి దేవాలయంలో సోమవారం వన భోజనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇటీవల నూతనముగా ఎన్నుకోబడిన దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేల సంఖ్యలో భక్తులు హాజరైనారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ దేవికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. కార్తీకమాస వనభోజనాల కార్యక్రమంలో హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులను అభివృద్ధి నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎం జనార్దన్, మంద రఘువీర్ (బిన్నీ) ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు చారు . వీరిలో ఎంఎల్ సి కోటిరెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ యాడ్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ ముఖ్య సలహాదారులు కౌన్సిలర్ తిరుమల కొండ మోహన్ రావు, కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ, రమేష్ జి, మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లికార్జునరావు, డాక్టర్ కేశవ్ అజ్మీర , రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.